ప్రజాశక్తి

మంగళవారం 29 నవంబర్ 2022 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

పూలే ఆలోచనలు నేటి తరానికి

మార్గదర్శకం

మంత్రులు చెల్లుబోయిన, జోగి

ప్రజాశక్తి - విజయవాడ : సామాజిక న్యాయం మహిళా అభ్యున్నతికి పోరాడిన తత్వవేత్త, విద్యావేత్త మహాత్మ జ్యోతి రావు పూలే చిరస్మరణీయులని, ఆయన ఆశయాలు, ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగిరమేష్ అన్నారు. మహాత్మ జ్యోతి రావు పూలే 132వ వర్ధంతిని పురస్కరించుకుని నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద సోమవారం మంత్రులు చెల్లుబోయిన, జోగి, శాసనసభ్యులు మల్లాదివిష్ణువర్ధన్, వెల్లంపల్లి శ్రీనివాస్‌రావు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి జ్యోతి రావు పూలే కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ నేడు సమాజంలో మహిళలు అన్ని రంగాలలో ముందుండేందుకు కారణం మహాత్మ జ్యోతి రావు పూలే ఆలోచన విధానాలేనన్నారు. మహిళలు పురుషులతోపాటు సమాన హక్కు పొందాలంటే అది విద్య ఒక్కటే మార్గమని మహాత్మ జ్యోతి రావు పూలే నమ్మకమన్నారు. తన భార్య విద్యను అభ్యసించేలా ప్రోత్సహించడంతో ఆమె దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా కాకలిగారన్నారు. ఈకార్యక్రమంలో జాయింట్‌కలెక్టర్ ఎస్ నుపూర్ అజయ్ కుమార్, బిసి సంక్షేమ శాఖ డైరెక్టర్ బి అర్జున్‌రావు, జాయింట్ డైరెక్టర్ తనూజరాణి, డిప్యూటి డైరెక్టర్ సిహెచ్. లక్ష్మి దుర్గ, డిప్యూటి మేయర్ బెల్లం దుర్గ, అవుతు శైలజరెడ్డి, బిసి సంఘ నాయకులు పాల్గొన్నారు.

రాజధానిలో 'నిశ్శబ్దం'!

సుప్రీం తీర్పుతో నైరాశ్యం · ప్రభుత్వానికి ఊరట

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్ర రాజధాని అమరావతి అభివృద్ధిపై గత మార్చిలో హైకోర్టు ఇచ్చిన తీర్పులోని కొన్ని అంశాలపై సుప్రీంకోర్టు స్టే విధించడంతో ఆ ప్రాంతంలో నిశ్శబ్ద వాతావారణం నెలకొంది. సుప్రీంకోర్టు తాజా నిర్ణయాలపై రాజధానిలో రైతులు కొంత నిరాశకు గురయ్యారు. ప్రధానంగా రాజధానిలో అభివృద్ధి పనులకు సంబంధించి హైకోర్టు నిర్దేశిత కాలపరిమితిని విధించడాన్ని సుప్రీంకోర్టు తప్పుపట్టింది. అంతేగాకుండా అభివృద్ధి అంతా ఒకేచోట కేంద్రీకరించాలా అని ప్రశ్నించింది. కాలపరిమితి లేకపోతే తమ పరిస్థితి ఏమిటన్నదీ రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇలా అయితే తమకు అభివృద్ధి చేసిన ప్లాట్లు ఎప్పటికి దక్కుతాయోనని రైతులు తీవ్ర గందరగోళంలో ఉన్నారు. రాజధానిని అభివృద్ధి చేయకపోతే తమ ప్లాట్లకు ధరలెలా వస్తాయన్నది రైతులను వేధిస్తున్న ప్రశ్న. రాజధానికి భూములిస్తే మీకు ఎంతో మేలు జరుగుతుందని గత ప్రభుత్వం రైతులకు ఆశపెట్టింది. 2015లో భూములు తీసుకున్న అప్పటి ప్రభుత్వం 2018 నాటికి అభివృద్ధి చేసిన ప్లాట్లు ఇవ్వాల్సి ఉంది. గత ప్రభుత్వం వారికి ప్లాట్లు ఇవ్వలేకపోయింది. వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏమాత్రం పట్టించుకోలేదు. ఇప్పుడు తమ పరిస్థితి ఏమిటని రైతులు మదనపడుతున్నారు. రాజధాని భూ సమీకరణలో భూములిచ్చిన దాదాపు 24 వేల మంది రైతులతోపాటు 29 గ్రామాల పరిధిలో భూములు కొని పెట్టుబడి పెట్టి తీవ్ర నైరాశ్యంలో ఉన్న వారికి కూడా సుప్రీంకోర్టు ఉత్తర్వులు తీవ్ర అయోమయంలోకి నెట్టాయి. గత ప్రభుత్వ హయాంలో రైతుల వద్ద భూములు కొని సమీకరణలో ఇచ్చిన వారు తాము నిండా మునిగిపోయామని వాపోతున్నారు. మొత్తంగా సుప్రీంకోర్టులో జరిగిన వాదప్రతివాదనలు, న్యాయమూర్తులు ప్రభుత్వం తరపున వాదించిన న్యాయవాదులను ప్రశ్నించిన తీరు, తుదిగా హైకోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే ఉత్తర్వులు తదితర అంశాలు తీవ్ర కలకలం రేపాయి. సుప్రీంకోర్టు ఉత్తర్వులు తమకు ఊరట కలిగించేవిగా ఉన్నాయని అధికార వైసిపి నాయకులు కొంతమంది సంతోషంగా ఉన్నారు. అయితే రైతులు మాత్రం సిఆర్‌డిఎ విషయంలో ఇప్పటికీ తమ వాదనకు ఢోకా లేదని భావిస్తున్నామని చెబుతున్నారు. వైసిపి ప్రభుత్వం అమరావతిని అభివృద్ధి చేస్తుందన్న నమ్మకం తమకులేదని అమరావతి ఐక్య కార్యచరణ సమితి నాయకులు వ్యాఖ్యానిస్తున్నారు. అభివృద్ధి చేయడానికి

కాలపరిమితిని మాత్రమే సుప్రీంకోర్టు తప్పు పట్టిందని, మిగతా అంశాల్లో రైతుల ప్రయోజనాలకే మొగ్గుచూపిందనే వాదన కూడా ఉంది. వచ్చే ఏడాది జనవరి 31వ తేదీకి సుప్రీంకోర్టు ఈ కేసును వాయిదా వేయడంతో అప్పటి వరకు ఈ ప్రతిష్టంభన కొనసాగనుంది.

2019లో వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంత వరకు రాజధాని ప్రాంతంలో ఎటువంటి అభివృద్ధి పనులు జరగలేదు. అంతేగాక 2019 డిసెంబరు 17న శాసనసభలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి చేసిన మూడు రాజధానుల ప్రకటనతో 29 గ్రామాల్లో రైతులు ఒక్కసారిగా ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. అంతేగాక అమరావతి ఐక్య కార్యచరణ సమితిగా ఏర్పడి 2019 డిసెంబరు 18 నుంచి ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు విరామం లేకుండా 1077 రోజులుగా రైతులు తమ ఆందోళనను వివిధ రూపాల్లో కొనసాగిస్తున్నారు. టిడిపి ప్రభుత్వ హయంలో 33,700 ఎకరాల భూమిని భూ సమీకరణ ద్వారా రైతులు సిఆర్‌డిఎకు ఇచ్చారు. అందుకు ప్రతిగా అభివృద్ధి చేసిన ప్లాట్లను ఇస్తామని అప్పటి ప్రభుత్వం చెప్పింది. మూడేళ్లలోగా అభివృద్ధి చేసిన ప్లాట్లు ఇస్తామని సిఆర్‌డిఎ చట్టంలో పేర్కొన్నారు. అయితే టిడిపి హయాంలో ఈ రైతులకు కాగితాల్లో ప్లాట్లు ఇచ్చినా వాటిని అభివృద్ధి చేయలేదు. ఈలోగా ప్రభుత్వం మారింది. 2019 మే 30న అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం రాజధాని అభివృద్ధిపై దృష్టి సారించకపోగా, అదే ఏడాది డిసెంబరు 17న మూడు రాజధానులపై చేసిన ప్రకటన 29 గ్రామాల్లో కలకలం రేపింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు 1077 రోజులపాటు రైతులు అలుపెరగని పోరాటం చేశారు. గత ఏడాది నవంబరు 22న సిఎం జగన్ అసెంబ్లీలో (మిగతా 6లో)

కృష్ణా కలెక్టరేట్లో జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి పేర్ని, కలెక్టర్ రంజిత్ బాషా తదితరులు

రైతన్నకు ప్రభుత్వం అండ

'వడ్డీ, పెట్టుబడి రాయితీ జమ'లో మాజీ మంత్రి పేర్ని, కలెక్టర్ డిల్లీరావు

ప్రజాశక్తి - విజయవాడ, కలెక్టరేట్ (కృష్ణా) : రైతులు విత్తనం నాటిన నాటి నుండి పంట విక్రయించుకునే వరకు ప్రతి అడుగులోను ప్రభుత్వం అండగా ఉండి, రైతుల సంక్షేమానికి కృషి చేస్తోందని మాజీ మంత్రి పేర్ని నాని, ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అన్నారు. రైతులకు వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాల రాయితీ ఇన్‌పుట్ సబ్సిడీలను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుండి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా రైతుల ఖాతాలలో నేరుగా జమ చేశారు. విజయవాడ, మచిలీపట్నంలోని కలెక్టరేట్ల నుండి రైతులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. మచిలీపట్నం కలెక్టరేట్లో జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి పేర్ని నాని, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ డాక్టర్ మహేష్ కుమార్ రావిరాల తదితరులు రూ.10.71 లక్షల సున్నావడ్డీ, రూ.120.85 లక్షల నష్టపరిహార పెట్టుబడి రాయితీ నమూనా చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈసందర్భంగా నాని మాట్లాడుతూ రబీ 2020-21లో జిల్లాలోని 10,047 మంది రైతులకు రూ.1.94 కోట్లు వడ్డీ రాయితీని చెల్లిస్తామన్నారు. (మిగతా 6లో)

'సంకల్ప సిద్ధి' కేసులో ఐదుగురు అరెస్టు

రూ.51.60 లక్షల నగదు, బంగారం, వెండి వస్తులు స్వాధీనం

ప్రజాశక్తి - విజయవాడ : గుత్తా వేణుగోపాలకష్ణ అనే వ్యక్తి సంకల్ప సిద్ధి ఈకార్ట్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ పేరుతో మనీ సర్క్యులేషన్ స్కీమ్‌ను నిర్వహిస్తున్నాడని, ఈ స్కీం ద్వారా అమాయక ప్రజలకు ఒకటికి మూడు రెట్లు డబ్బులు ఇస్తానని అత్యాశ చూపి మోసం చేస్తున్నాడనే ఫిర్యాదుపై సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి విచారించినట్లు ఎన్‌టిఆర్ జిల్లా కమిషనర్ కాంతి రాణా టాటా తెలిపారు. పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో సంకల్ప సిద్ధి కంపెనీ మనీ సర్క్యులేషన్ స్కీంగా తేల్చి ఈ నేరంతో సంబంధమున్న ఐదుగురి అదుపులోనికి తీసుకున్నట్లు తెలిపారు. సంకల్ప సిద్ధి సంస్థకు చెందిన వివిధ ప్రదేశాల్లో సోదాలు నిర్వహించినట్లు తెలిపారు. విజయవాడ గాంధీనగర్ కు చెందిన గుత్తా వేణు గోపాల్ ఏవేణు, కర్ణాటక రాష్ట్రం బళ్ళారి విద్యానగర్‌కు చెందిన గుత్తా కిషోర్, విజయవాడ గాంధీనగర్‌కు చెందిన గంజాల లక్ష్మి, గుంటూరు జిల్లా సీతానగారానికి చెందిన సైయద్ జాకీర్ హుస్సేన్, విజయవాడ నిడమానూరుకు చెందిన మావూరి వెంకట నాగలక్ష్మిలను అరెస్టు చేసినట్లు తెలిపారు. నిందితుల వద్ద నుండి రెండు కార్లు, 10 సెల్‌ఫోన్లు, సుమారు 728 గ్రాముల విలువైన బంగారపు వస్తువులను, సుమారు 9.5 కిలోల వెండి వస్తువులను, సుమారు రూ.51.60 లక్షల నగదును, నాలుగు కంప్యూటర్లు, ఒక లాప్ టాప్, రెండు నగదు లెక్కింపు మిషన్లు, కొన్ని ల్యాండ్ డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. లావాదేవీలు జరిపిన బ్యాంక్ అకౌంట్లు, స్థిర నిధులను, కొన్న ఆస్తులను గుర్తించినట్లు సిపి తెలిపారు. వాటిని చట్ట ప్రకారం స్వాధీనం చేసుకుని బాధితులకు న్యాయం చేస్తామని తెలిపారు.

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాశీనాధ్ తదితరులు

ఇళ్లు తొలగించకుండా రక్షణ గోడ నిర్మాణం

కలెక్టర్‌కు కృష్ణాకరకట్ట పరిరక్షణా కమిటీ వినతి

సానుకూలంగా స్పందించిన కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ : కృష్ణలంక 21వ డివిజన్ పద్మావతి ఘాట్ నుంచి 20వ డివిజన్ వారధి వరకు ఇళ్లు తొలగించకుండా రక్షణ గోడ నిర్మాణం చేపట్టాలని కోరుతూ కృష్ణాకరకట్ట పరిరక్షణా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్లో జరిగిన 'స్పందన' కార్యక్రమంలో ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావుకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా మాజీ కార్పొరేటర్ దోనేపూడి కాశీనాధ్ మాట్లాడుతూ స్థానికులు, సిపిఎం, ప్రజాసంఘాలు చేసిన ఆందోళనల ఫలితంగానే ప్రభుత్వం (మిగతా 6లో)

భవానీ దీక్షల విరమణకు క్యూలైన్ల పనులు ప్రారంభం

ప్రజాశక్తి-వన్‌టౌన్: భవానీ దీక్షా విరమణ మహోత్సవాలు-2022 సందర్భంగా సోమవారం ఆలయ కార్యనిర్వహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ సమక్షంలో ఆలయ స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద శర్మ ఆధ్వర్యంలో వినాయకస్వామి దేవస్థానం వద్ద క్యూ లైన్ పనులు ప్రారంభించారు. అనంతరం ఘాట్ రోడ్‌లోని ఓం-టర్నింగ్ వద్ద కూడా పూజలు నిర్వహించి క్యూ లైన్ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైదిక కమిటీ సభ్యులు ఆర్.శ్రీనివాస శాస్త్రి, ఆలయ కార్యనిర్వాహక ఇంజినీర్లు కెవిఎస్ కోటేశ్వరరావు, లింగం రమాదేవి, ఉప కార్యనిర్వాహక ఇంజినీరు వెంకటేశ్వరరావు, సహాయ కార్యనిర్వాహక ఇంజినీర్ బొప్పన అశోక్‌కుమార్, పి.మస్తానయ్య పాల్గొన్నారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలోని దుర్గమ్మను సోమవారం మాజీ రాజ్యసభ సభ్యులు, సినీనటి జయప్రద దర్శించుకున్నారు. ఆమెకు అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు.

దుర్గగుడిలో అభివృద్ధి పనుల పరిశీలన

శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దేవస్థానాన్ని టెక్నికల్ కమిటీ వారు కొండ మీద జరుగబోవు రాతి మండపం, క్యూ లైన్లు మరియు రాక్ మిటిగేషన్ పనులను సోమవారం పరిశీలించారు. కార్యనిర్వహణాధికారి దర్భముళ్ళ భ్రమరాంబ సమక్షంలో పనులకు సంబంధించిన కొన్ని సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ కమిటీకి చెందిన ఎండోమెంట్ సాంకేతిక సలహాదారు విశ్రాంత ఈఎన్‌సి (పిఆర్) ఆర్.కొండలరావు, ఐఐటి కాన్పూర్ విశ్రాంత ప్రొఫెసర్ ఎమిరిటస్ ఎం.ఆర్. మాధవ్, ఐఐటి హైదరాబాద్ మరియు ప్రొఫెసర్, స్ట్రక్చరల్ ఇంజినీరింగ్ లాబొరేటరీ జి. అప్పారావు, ఐఐటి మద్రాస్ యస్. శ్రీనివాసరావు సి.ఇ. ఎండోమెంట్స్ డిపార్ట్‌మెంట్, ఆలయ కార్యనిర్వహణాధికారి దర్భముళ్ళ భ్రమరాంబ, కార్యనిర్వాహక ఇంజినీర్లు కె.వి.ఎస్ కోటేశ్వరరావు, లింగం రమాదేవి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై ఇఇతో సమీక్షిస్తున్న టెక్నికల్ కమిటీ

త్రోబాల్ పోటీల్లో హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-ఎ.కొండూరు: ఎ.కొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు స్కూల్ గేమ్స్‌లో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్ నాగవేణి తెలిపారు. విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో 17 సంవత్సరాలలోపు త్రోబాల్ విభాగంలో హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు పి.సంతోష్, బి.ఉపేంద్ర ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు

నీటి కొరత లేకుండా చూడాలని వినతి

ప్రజాశక్తి-విస్సన్నపేట: రాకెట్ సప్లయ్ చానల్ కింద ఉన్న ఏడు చెరువులకు నీళ్ళు వచ్చే కాలువ పూడిక తీయించి పంటలకు నీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ఏపి రైతుసంఘం ఆధ్వర్యంలో ఆయకట్టు రైతులు సోమవారం తిరువూరు నగర పంచాయతీ 13వ వార్డుకు సంబంధించిన 7వ సచివాలయంలో వినతిపత్రం అందజేశారు. సరిహద్దు తెలంగాణా రాష్ట్రం, ముత్తగూడెం నుండి తిరువూరులోని ఏడు చెరువులకు రాకెట్ సప్లయ్ చానల్ ద్వారా గత పదేళ్ల నుండి కాలువ అభివృద్ధి పనులు చేయకపోవడంతో పిచ్చి, ముళ్లచెట్లతో పాటు పూడిక తీయనందున నీటి పారుదలకు ఆటంకం ఏర్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఎస్.వెంకటేశ్వర్లు, చప్పిడి సురేష్, దూరిసేటి కృష్ణమాచారి, సత్యనారాయణ, ఎస్వీ భద్రం, గుర్రం నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించొద్దు : సిఐ

ప్రజాశక్తి-నందిగామ: ట్రాఫిక్ కి అంతరాయం కలిగించకుండా పోలీస్ వారికి సహకరించాలని నందిగామ సిఐ కె.సతీష్ పేర్కొన్నారు. సోమవారం నందిగామ పోలీస్ స్టేషన్ లో తోపుడు బండ్ల యజమానులతో నందిగామ సిఐ కె సతీష్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పట్టణంలో నెలకొన్న ట్రాఫిక్‌పై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని వివరించారు. గాంధీ సెంటర్, మెయిన్ బజార్ మరియు చందర్లపాడు రోడ్డులో గల తోపుడుబండ్లను ఒక వారం వ్యవధిలో తొలగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు సురేష్, పండు దొర పాల్గొన్నారు. అడవిరావులపాడు, లింగాలపాడు, తక్కెళ్లపాడు గ్రామాల్లోని ప్రజలకు ఆన్లైన్ మోసాల పట్ల నందిగామ సిఐ సతీష్ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ తెలియని వ్యక్తులు ఫోన్ చేసి బ్యాంక్‌కు సంబంధించిన వివరాలు అడిగితే ఇవ్వవద్దన్నారు. గ్రామాల్లోని మహిళలు దిశ యాప్ పట్ల అవగాహన కలిగి ఉండాలని, ప్రతిఒక్కరూ యాప్ డౌన్లోడ్ చేసుకొని రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు.

అన్ని రంగాలకు ప్రాధాన్యం : ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి-గంపలగూడెం: తమ పాలనలో అన్ని రంగాలకు ప్రాతినిధ్యం కల్పిస్తున్నట్లు తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి పేర్కొన్నారు. సోమవారం ఆయన దుందిరాలపాడు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో పాత హరిజనవాడకు చెందిన మహిళలు తమకు తాగేందుకు మంచినీళ్ళ సౌకర్యం లేదని వెంటనే ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే మంచినీటి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం గంపలగూడెం మండల పరిషత్ నందు ఎంపిపి శ్రీలక్ష్మి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే రక్షణ నిధి మాట్లాడుతూ సీఎం జగన్ ఆధ్వర్యంలో అన్ని రంగాలను ముందుకు తీసుకుపోతున్నట్లు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్ బంక బాబురావు, ఎంపిటిసి తాళ్లూరి వెంకటరావమ్మ, పిఎసిఎస్ అధ్యక్షులు రాంబాబు, జడ్పిటిసి కె.శామ్యూల్, తహశీల్దార్ జి.బాలకృష్ణారెడ్డి, ఎంపిడివో వైపి రెడ్డి పాల్గొన్నారు.

ట్రాలీ లారీ బోల్తా

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని గరికపాడు 65వ జాతీయ రహదారి ఆర్‌టిఒ ఆఫీస్ ఎదురుగా గల విజయవాడ నుండి హైదరాబాద్ రోడ్డు లో సోమవారం భారీ ఐరన్ పోల్స్‌తో వెళ్తున్న ట్రాలీ లారీ నుండి రోడ్డు పై పడటంతో వాహనాలు వెళ్ళుటకు అంతరాయం కలగడంతో పోలీసులు రూటు మార్చి ట్రాఫిక్ ను క్లియర్ చేసి వాహనాలు వేరే రూటుకు తరలించారు.

లంక భూములను సొసైటీకి కేటాయించాలని ధర్నా

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: రెవెన్యూ అధికారులు కేటాయించిన 57 ఎకరాల లంక భూములను కనకదుర్గ అగ్నికుల క్షత్రియ ఫీల్డ్ లేబర్ సొసైటీకే ఇవ్వాలని ఏపి మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కోలాటి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. కనకదుర్గ అగ్నికుల క్షత్రియ ఫీల్డ్ లేబర్ కోఆపరేటివ్ సొసైటీకి కేటాయించిన త్రిలోచనాపురం లంక భూములను మత్స్యకారుల సొసైటీకి స్వాధీనపరిచి న్యాయం చేయాలని కోరుతూ స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ఏపి మత్స్యకార్మిక సంఘం ఆధ్వర్యాన సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కావాలనే కొంతమంది మత్స్యకారులకు భూములు చెందకుండా చేయాలని చూస్తున్నారని, మత్స్యకారుల మధ్య తగాదాలు సృష్టించి లబ్ది పొందాలని చూస్తున్నారని అన్నారు. ఏపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి పివి ఆంజనేయులు మాట్లాడుతూ మూలపాడు త్రిలోచనాపురం లంక భూముల్లో రాజకీయ జోక్యం తగదన్నారు.



తరగతి గదులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-కంచికచర్ల: మండలంలోని గనిఆత్కూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్‌రావు సోమవారం శంకుస్థాపన చేశారు. నాడు నేడు పథకంలో భాగంగా అదనపు తరగతి గదుల నిర్మాణానికి 1.10 కోట్ల రూపాయలు నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి పాటిబండ్ల హరిజగన్నాథరావు, కో ఆప్షన్ సభ్యులు షేక్ బాషా, నాయకులు మార్త శ్రీనివాసరావు, వెలగలేటి బాబు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

ప్రజాశక్తి-కంచికచర్ల: పరిటాల, నక్కలంపేట గ్రామాల్లో మండల పరిషత్ పాఠశాలలను ఎంఈఓ చిట్టిబాబు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించారు. విద్యార్థులు, సిబ్బందితో కలిసి మధ్యాహ్న భోజనం తిని నాణ్యతను పరిశీలించారు. మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం విద్యార్థులకు అందించాలని వంట ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు. అనంతరం హరిజనవాడ పాఠశాలలో జరుగుతున్న నాడు నేడు పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు శర్మ, శేషం గోపాలరావు, సిఆర్‌పి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కేన్సర్ వైద్య శిబిరం

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ ప్రభుత్వ ఆసుపత్రిలో విజయవాడకు చెందిన అమెరికన్ ఆంకాలజీ ఇన్‌స్టిట్యూషన్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా కేన్సర్ వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు, దాతలు ఏర్పాటు చేసిన మెగా మెడికల్ క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ గుడివాడ సాంబశివరావు, సూపరింటెండెంట్ డాక్టర్ సీతారావమ్మ తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభలు నిర్వహించాలి : ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి-వీరులపాడు: మండల ప్రజా పరిషత్ సర్వసభ్యుల సమావేశం అధ్యక్షురాలు కోటేరి శ్రీలక్ష్మి అధ్యక్షతన సోమవారం జరిగింది. సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్‌రావు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి గ్రామసభలు నిర్వహించి చర్చించాలన్నారు. గ్రామసభల దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి అరుంధతిదేవి, జిల్లా పరిషత్ సభ్యురాలు అమర్లపూడి కీర్తి సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

హింసకు వ్యతిరేకంగా గళం విప్పాలి

ప్రజాశక్తి-విజయవాడ: మహిళలపై హింసకు వ్యతిరేకంగా స్థానిక గాంధీనగర్ శారదా కళాశాలలో సోమవారం ఐద్వా ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నాగేశ్వరశర్మ మాట్లాడుతూ సమాజంలో మహిళలు, బాలికలపై జరుగుతున్న హత్యలు, అత్యాచారాలపై ప్రతి ఒక్కరూ స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సమాజంలో ఆడ, మగ ఇద్దరూ సమానమేననే భావన కల్గి ఉండి, బాలికలను, మహిళలను గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి కె.శ్రీదేవి, యూన్నీ, సరోజ, ఆష, షకీలా తదితరులు పాల్గొన్నారు.

తిరుపతమ్మ ఆలయ హుండీల లెక్కింపు

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు: స్థానిక శ్రీ తిరుపతమ్మ ఆలయం హుండీలను సోమవారం లెక్కించినట్లు ఆలయ సంయుక్త కమిషనర్ ఎస్‌వివిఎస్ మూర్తి తెలిపారు. హుండీల ద్వారా 80,78,682 రూపాయలు, 115.400 బంగారం, 1.045 వెండి వచ్చిందని పేర్కొన్నారు. కేవలం 80 రోజుల వ్యవధిలోనే ఇంత పెద్ద మొత్తంలో ఆదాయం అమ్మవారికి వచ్చిందని తెలిపారు. అనంతరం డిసెంబర్ 19వ తేదీ నుండి 24వ తేదీ వరకు జరుగు శ్రీ తిరుపతమ్మ అమ్మవారి మండల దీక్ష మాలధారణ కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నందిగామ గ్రూప్ టెంపుల్ ఇన్స్పెక్టర్ అనురాధ, చైర్మన్ చెన్నకేశవరావు తదితరులు పాల్గొన్నారు.



జలజీవన్ మిషన్‌కు రూ.91.85 కోట్లు మంజూరు

ప్రజాశక్తి-నందిగామ: ప్రతి ఇంటికి కుళాయి అందించటమే ధ్యేయమని ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు అన్నారు. నందిగామ పట్టణంలోని శాసనసభ్యుల కార్యాలయంలో రూరల్ వాటర్ సప్లై అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో జలజీవన్ మిషన్ పనులపై ఎమ్మెల్యే సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు రూ.91.85 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. మండలాల్లోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేయవలసిన పైపులైన్ పనులకు సంబంధించి అంచనాలను రూపొందించాలని, త్వరగా పనులు మొదలుపెట్టేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. గతంలో మంజూరైన రూ.28 కోట్లతో పలు గ్రామాల్లో జలజీవన్ మిషన్ ద్వారా పైపులైన్ పనులు చేపట్టామన్నారు.

ఉచిత శిక్షణను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ఐటిసి ప్రధం స్వచ్ఛంద సంస్థ అందిస్తున్న ఉచిత ఒకేషనల్ కోర్సులను వినియోగించుకోవాలని సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటనలో కోరారు. రెండు మాసాల పాటు ఉచిత వసతి భోజన సదుపాయంతో పాటు శిక్షణను ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కూడా కల్పిస్తుందని ఆయన తెలిపారు. హాస్పిటాలిటీ, ఎలక్ట్రీషన్, హెల్త్ కేర్, మల్టీ ఫంక్షనల్ ఆఫీస్ అసోసియేట్, వెల్డింగ్, ఆటోమోటివ్ ట్రేడ్స్‌లో ఉన్న అవకాశాలను యువతీ, యువకులు వినియోగించుకోవాలని ఆయన కోరారు. వివరాలకు 8639500123ను సంప్రదించాలని సూచించారు.

రాష్ట్రస్థాయిలో శ్రీవాహిని విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు శ్రీవాహిని పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు అడ్వాన్స్ ఫ్లోర్ క్లీనింగ్ మెషీన్ తయారీలో జిల్లా స్థాయిలో గెలుపొంది రాష్ట్రస్థాయిలో పాల్గొన్నారని ప్రిన్సిపాల్ పవన్ కుమార్ తెలిపారు. రాష్ట్ర సాంకేతిక విద్య శిక్షణ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన పాలిటెక్ ఫెస్ట్ కార్యక్రమంలో అడ్వాన్స్ ఫ్లోర్ క్లీనింగ్ మెషీన్‌ను తమ విద్యార్థులు తయారుచేసి కళాశాలకు రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు తీసుకురావటం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా సోమవారం కళాశాలలో విద్యార్థు లను ప్రిన్సిపాల్ తో పాటు శ్రీవాహిని ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ నా గేంద్రబాబు, చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు, సెక్రటరీ ఊటుకూరు, సుబ్రహ్మణ్యం, ఎఒ ముత్యాల కిషోర్‌బాబు, ఇంజనీరింగ్ మెకానికల్ విభాగాధి పతి ఎస్. కిరణ్‌కుమార్, మెకానికల్ పాలిటెక్నిక్ విభాగాధిపతి ఎస్.రామకృష్ణ తదితరులు అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇలాంటి నూతన ఆవిష్కరణ ప్రయోగాలను రూపొందించి రాష్ట్రానికి ఖ్యాతి తీసుకురా వాలని సూచించారు.

సమగ్ర దర్యాప్తుతో కేసులు పరిష్కరించాలి : ఎస్పి

అర్జీ పరిశీలిస్తున్న ఎస్పి పి.జాషువా

ప్రజాశక్తి - మచిలీపట్నంఅర్బన్

సమగ్రమైన దర్యాప్తుతో కేసులు పరిష్కరించాలని జిల్లా ఎస్పీ పి. జాషువ అన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందనకు జిల్లా నలుమూల నుండి వివిధ సమస్యలతో ఫిర్యాదు దారులు స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం ఫిర్యాదులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం వహించవద్దని అధికారులకు సూచించారు. నిర్ణీత సమయంలో వారికి న్యాయ మందించాలని తెలిపారు. సమస్యలను సానుకూలంగా విని, ముఖాముఖి చర్చించి సమస్యలపై చట్ట పరిధిలో పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కారం అందించేలా హామీ ఇచ్చారు. ప్రతి ఫిర్యాదుపై స్పందించిన సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

స్పందలలోని ఫిర్యాదులు : గన్నవరం నుండి లతా అనే మహిళ తన దగ్గర బంధువులకు వివాహ అవసరాల నిమిత్తం రూ 4 లక్షలు అప్పుగా ఇచ్చింది. డబ్బులు తిరిగి ఇవ్వమని అడిగితే బెదిరింపులకు పాల్పడుతున్నారని న్యాయం చేయమని ఫిర్యాదు చేసింది. అవనిగడ్డలో నివాసముండే సురేష్ 10 వ తరగతి పూర్తి చేసి చిన్నాచితగా పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. స్నేహితుల్లో ఒకరు హెూంగార్డ్ ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మపలికి రూ 2 లక్షల తీసుకొని ఉద్యోగం అడిగితే పొంతన లేని సమాధానాలు చెప్తున్నాడని న్యాయం చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నాడు. వేదమంత్రాల నడుమ వివాహమాడి, నిండు నూరేళ్ల కష్టసుఖాల్లో తోడుగా ఉంటాడనుకున్న భర్త అదనపు కట్నం కోసం, అత్తమామలు ఇంటి నుండి గెంటివేసారని పెనమలూరుకి చెందిన మహిళ స్పందనలో ఎస్పీకి ఫిర్యాదు చేసింది.

దుప్పట్ల పంపిణీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా సోమవారం మండలంలోని చంద్రాల గ్రామంలో నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ కు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు సాయన పుష్పవతి, మాజీ జెడ్పిటిసి సభ్యులు జంగమోహనరావు చంద్రాల చిట్టిబాబు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'స్పందన' అర్జీలు సత్వరమే పరిష్కరించాలి :డిఆర్ఒ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : స్పందన అర్జీలు నిర్దేశించిన గడువులోగా పరిష్కరించాలని, రీఓపెన్ అర్జీలు సత్వరమే పరిష్కరిం చాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వర్లు అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ లో డిఆర్ఓ స్పందన నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా డిఆర్వో మాట్లాడుతూ స్పందన అర్జీలు పరిష్కారంతో పాటు గ్రామదర్శిని కార్యక్రమం కింద గుర్తించిన సమస్యలు సత్వరమే పరిష్కరించుటకు గాను అధికారులు తనిఖీ నివేదకలతో పాటు గుర్తించిన సమస్యలు అప్లోడ్ చేయాలన్నారు. తద్వారా వాటి పరిష్కారానికి వివిధ శాఖలకు ఆయా సమస్యలు పంపడం జరుగు తుందన్నారు. ఈ సమావేశంలో ముడా వీసి బి.నారాయణ రెడ్డి, ఆర్డీఓ ఐ.కిషోర్, డిపిఓ నాగేశ్వరనాయక్, డిఇఓ తహెరా

సుల్తానా, డిఆర్ డిఎ పిడి పిఎస్ఆర్ ప్రసాద్, డిఎల్డీవో సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

బడుగుల అభ్యున్నతికి శ్రమించిన పూలే

నివాళులర్పిస్తున్న కలెక్టర్ రంజిత్ బాషా

మచిలీపట్నంలోని పౌరసంక్షేమ సంఘం ఆధ్వర్యంలో...

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకువెళ్లాలని కృష్ణా జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా పిలుపునిచ్చారు. మహాత్మా జ్యోతిరావు పూలే 132 వ వర్ధంతి సందర్భంగా ఆయన సోమవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశపు మందిరంలో పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ మహేష్ కుమార్ రావిరాల, జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు జన్ను రాఘవరావు, జిల్లా సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ సరస్వతి, పలువురు అధికారులు వార్డెన్లు పాల్గొన్నారు.

సమాజంలో ఉన్న రుగ్మతాలను పారదోలేందుకు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించిన వ్యక్తి జ్యోతిరావు పూలే పట్టణ పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ కొడాలి శర్మ అన్నారు. జ్యోతిబాపూలే 132 వర్ధంతి పురస్కరించుకుని సోమవారం జ్యోతిరావు పూలే విజ్ఞానకేంద్రంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జ్యోతి బాపూలే విజ్ఞాన కేంద్రం నిర్వాహకులు మాదాల వెంకటేశ్వరరావు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి. పవన్, ఐద్వా జిల్లా కార్యదర్శి వి.జ్యోతి, నగర కార్యదర్శి కే సుజాత, అంగన్వాడి జిల్లా కార్యదర్శి ఏ రమాదేవి, సిఐటియు నగర కార్యదర్శి సిహెచ్ జయరావు లు పాల్గొన్నారు.అలాగే స్థానిక వలందపాలెంలో ఉన్న పూలే విగ్రహానికి మాజీ మంత్రి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర పూలమాలవేసి నివాళులర్పించారు. నియోజకవర్గం తెదేపా బీసీ విభాగం అధ్యక్షులు, సభ్యులు, తెలుగుదేశం పార్టీ నగర, గ్రామీణ అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** మండల సిఐటియు ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 132వ వర్ధంతిని స్థానిక బస్టాండ్ వెనుక సెంటర్లో సోమవారం నిర్వహించారు. ముందుగా పూలే చిత్ర పటానికి సిఐటియు మండల సహాయ కార్యదర్శి బొగ్గవరపు కోటేశ్వరరావు, కోశాధికారి రావాడ గోపాల్లు పూల మాల వేసి నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా సిపిఎమ్.నాయకులు బి.వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ కుల వ్యవస్థ నశించాలని, ప్రవేటు రంగంలో రిజర్వేషన్లు అమలు పరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్లంబర్స్ యూనియన్ కార్యదర్శి ఏ.రామకష్ణ, పెయింటింగ్ యూనియన్ నాయకులు దార్ల చిన్ని(కిషోర్), సభ్యులు తిరునగరి వెంకట్,తిరునగరి ప్రభాకరరావు, సీహెచ్. శివరామకష్ణ, జంగం రామయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే గుడ్లవల్లేరు సంత రోడ్‌లో గల సాయి విద్యానికేతన్ ఉపాధ్యాయులు, విద్యార్థులు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** స్థానిక వైసిపి కార్యాలయంలో పూలే చిత్రపటానికి ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు పూలదండలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ దొంగల సుమతి దేవి, జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, వైఎస్ఆర్సిపి నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాష, లంకమ్మ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్ :** బాపులపాడు మండల తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర టీడీపీ బిసి సెల్ కార్యనిర్వాహణ కార్యదర్శి చెన్నుబోయిన శివయ్య, రాష్ట్ర వాణిజ్యాశాఖ విభాగం అధ్యక్షులు వేగిరెడ్డి పాపారావు, పార్లమెంటరీ మహిళా అధికార ప్రతినిధి వడ్డీలి లక్ష్మి కుమారి, గన్నవరం నియోజకవర్గం బి సి సెల్ టీడీపీ ప్రధాన కార్యదర్శి మజ్జిగ నాగరాజు, బాపులపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గార్లపాటి రాజేశ్వరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం :** గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పూలే చిత్రపటానికి తేదేపా ఇంఛార్జి, శాసనమండలి సభ్యుడు బచ్చుల అర్జునుడు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ సామాజిక విప్లకారుడు, అణగారిన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిబా పూలే అని అన్నారు. రాష్ట్ర రైతు అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శి దొంతు చిన్న, మండల పార్టీ అధ్యక్షుడు జాస్తి వెంకటేశ్వరరావు, ఉంగుటూరు మండల పార్టీ అధ్యక్షుడు ఆరుమళ్ళ వెంకటకష్ణారెడ్డి, పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడివాడ :** స్థానిక శరత్‌థియేటర్‌లోని వైకాపా కార్యాలయంలో జ్యోతిరావ్ పూలే చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైకాపా పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, వైసిపి నాయకులు చుండూరు శేఖర్, తదితరులు పాల్గొన్నారు. అలాగే గుడివాడ నియోజకవర్గ బిసి సంఘం అధ్యక్షుడు దారం నరసింహరావు అధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బిసి సంఘం రాష్ట్ర ప్రదాన కార్యదర్శి రావులకొల్లు వెంకటమలేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆగస్తి ఆదివిష్ణు, జిల్లా నాయకులు దొండపాటి వెంకటకృష్ణరావు, గగరిన్, రాధకృష్ణ, సూర్యనారయణ, పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు :** బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి రాజుల పాటి ఫణికుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైవీబీ రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. నగర పంచాయతీ మాజీ చైర్మన్ జంపాన పూర్ణచంద్రరావు, రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి సయ్యద్ అజత్ముల్లా, పరిమి భాస్కర్ 5వ వార్డు కౌన్సిలర్ పి, సంతోషి సలోమి, కుటుం బరావు తదిరులు పాల్గొని నివాళులర్పించారు. అలాగే ఉయ్యూరు శాఖా గ్రంధాలయంలో పూలే చిత్రపటానికి ప్రభుత్వవైద్యశాల అభివద్ధి కమిటీ చైర్మన్ జంపాన కొండలరావు, నగరపంచాయతీ వైస్ చైర్మన్ సోలె సురేశ్ మాలవేసి నివాళులర్పించారు. 6వ వార్డు కౌన్సిలర్ గోనమదన్, శివాలయం చైర్మన్ కుటుంబరాజు, ఊర కిషోర్, కొండపల్లి రమేష్ బాబీ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి :** బంటుమిల్లి లక్ష్మీపురం సెంటర్ వైయస్సార్ విగ్రహం వద్ద మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి వైసిపి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బంటుమిల్లి మండల పార్టీ అధ్యక్షులు మల్లిశెట్టి రాజబాబు, మత్స్యశాఖ స్టేట్ డైరెక్టర్ తిరుమని శ్రీనివాస్,ఏఎంసి వైస్ చైర్మన్ పాలడుగు బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ హింసా వ్యతిరేక దినోత్సవం

ప్రజాశక్తి-గుడివాడ

అంతర్జాతీయ హింస వ్యతిరేక దినోత్సవం మానవ హక్కుల దినం స్థానిక గవర్నమెంట్ ప్రభుత్వ ఎస్పీఎస్ కాలేజీలో సోమవారం ఘనంగా జరిగింది. గుడివాడ ఐద్వా కమిటీ ఆధ్వర్యాన మహిళలపై హింస సెమినార్ లో లాయర్ యశోద యామిని దేవి చట్టాల గురించి బాల్యవివాహాల చట్టాల గురించి తెలియజేశారు. ఐద్వా గుడివాడ సెక్రెటరీ పి రజిని మాట్లాడుతూ స్త్రీ పురుషులు సమానత్వ భావాలు కలిగి ఉండాలని, మహిళలందరూ సెల్ఫ్ డిఫెన్స్ నేర్చుకోవాలన్నారు. రాందేవ్ బాబా మహిళలను అవమానిస్తూ మాట్లాడిన మాటలను మహిళలు ఖండించాలని డిమాండ్ చేశారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ జయంతి మాట్లాడుతూ ఆరోగ్య పరిస్థితులు మీద బ్లడ్ పర్సంటేజ్ తెలియజేసి ప్రతి ఒక్కరూ పోషకాహారమైన తిండి తినాలని తక్కువ ఖర్చులో ఎక్కువ పోషకాలు తినొచ్చు అని చెప్పారు. ఐద్వా అధ్యక్షురాలు జిఎన్ఎస్ కుమారి గారు ప్రతిజ్ఞ చేయించారు.

అర్జీ పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వంశీ

ఇందుపల్లిలో 'గడపగడపకూ మనప్రభుత్వం'

ప్రజాశక్తి-ఉంగుటూరు

ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందని, ప్రజలంతా సామాజిక సమస్యలకు ప్రాధాన్యత ఇచ్చి వాటిని అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే డాక్టర్ వంశీ ప్రజలకు సూచించారు. సోమవారం ఉంగుటూరు మండలం ఇందుపల్లి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. వంశీ ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో రోడ్లు, మురుగు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి నర్రా ప్రసాదును ఎమ్మెల్యే ఆదేశించారు. పేదలకు ఆర్థిక చేయూత అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శేషగిరిరావు, ఈఓపిఆర్ డి భాషా, ఉంగుటూరు ఎంపీపీ సరోజిని, గ్రామ సర్పంచ్, ఉంగుటూరు ఎస్సై రాజు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి టివి బహూకరణ

ప్రజాశక్తి-గుడివాడ : స్థానిక శాంతి వృద్ధుల ఆశ్రమంలో లైన్స్‌క్లబ్ గౌరవ అధ్యక్షుడు బొగ్గవరపు తిరుపతయ్య తతీయ కుమారుడు బొగ్గవరపు విజయ్‌కుమార్ 17వ వర్ధంతిని పురస్కరించుకొని బొగ్గవరపు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.30 వేల విలువగల స్మార్టు టీవిని, పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ యాదవ సేవ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పుట్టి హరి కుమార్, పట్టణ ప్రముఖులు గాదే మోహనబాబు, కంతేటి హరిబాబు, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలే జీవితం ఆదర్శనీయం

ప్రజాశక్తి-భవానీపురం: జ్యోతిరావు పూలే జీవితం ఆదర్శప్రాయమని మాజీ మంత్రి, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం స్థానిక భవానీపురంలో గల ఎన్టీఆర్ జిల్లా వైసిపి కార్యాలయంలో పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వెలంపల్లి మాట్లాడుతూ బీసీల అభివృద్ధి కోసం నిరంతరం కృషిచేసిన వ్యక్తి జ్యోతిరావు పూలే అన్నారు. మహిళలు కూడా అన్ని రంగాల్లోపైకి రావాలని, వారికి విద్య అందించాలని ఆయన సతీమణిని చదివించి ప్రథమ ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్ది పేదలకు చదువు చెప్పించిన మహోన్నత వ్యక్తని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఎమ్మెల్సీ రుహుల్లా, దుర్గగుడి మాజీ ఛైర్మన్ పైలా సోమినాయుడు పాల్గొన్నారు. టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బీసీ మైనార్టీ నాయకులు రాష్ట్ర అధికార ప్రతినిధి నాగులుమీరా, నాయకులు సాదరబోయిన ఏడుకొండలు, కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వర (చంటి) పాల్గొన్నారు. గొల్లపూడి బీసీ సంక్షేమ భవన్ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఛాంబర్‌లో జరిగిన కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ తోలేటి శ్రీకాంత్, ఆర్‌టిసి బీసీ ఎంప్లాయ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు యస్.పి.శేషగిరిరావు, యాదవ మహాసభ నాయకులు మాదాల తిరుపతిరావు యాదవ్, విశ్వబ్రాహ్మణ యువజన సంఘం నగర అధ్యక్షులు చిట్టూరి హరీష్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ నుర్సాప్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గాంధీ సెంటర్లో జ్యోతి రావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే పూలే విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్‌రావు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నందిగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ షాబాన్ పాషా, సీనియర్ లాయర్ దాదా హుస్సేన్ అహ్మద్ అలీ, షేక్ మీరావలి, షేక్ సైదులు, చిన్నబాబు సాహెబ్ అల్లి బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని కమల సెంటర్‌లో వైసిపి యువజన నాయకులు సామినేని వెంకటకృష్ణప్రసాద్ బాబు, టిడిపి జాతీయ కోశాధికారి, శ్రీరాం రాజగోపాల్ పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు: స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పద్మకుమారి, మండల మహిళా సమైక్య కార్యాలయంలో సమైక్య అధ్యక్షురాలు కాకాని పద్మ, ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గాంధీ, జడ్పిటిసి సభ్యురాలు నాగమణి, మండల బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-విజయవాడ: దేశంలో అక్షర జ్యోతిని వెలిగించిన మహనీయులు మహాత్మా జ్యోతిరావు పూలే అని ఏపీ ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. ఆంధ్రప్రభ కాలనీలోని ఎమ్మెల్యే కార్యాలయంలో నగర డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజతో కలిసి ఎమ్మెల్యే పూలేకు నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కుక్కల అనిత, ఇసరపు దేవి రాజారమేష్, ఉమ్మడి రమాదేవి, యరగొర్ల తిరుపతమ్మ, ఎండి షాహినా సుల్తానా, ఉద్దంటి సునీత, కొంగితల లక్ష్మీపతి, శర్వాణి మూర్తి పాల్గొన్నారు.

పూలేకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వెలంపల్లి

నందిగామలో...

ఆకట్టుకున్న సైన్స్ ఎగ్జిబిషన్

విజయవాడ: కానూరు సెయింట్ థెరిసా స్కూల్లో ఆర్ట్స్ అండ్ సైన్స్ ఎగ్జిబిషన్‌ను పెనమలూరు మండల ఎంఇఒ కనకమహాలక్ష్మి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్లాంటేషన్, లైట్‌హౌస్, పర్యావరణం, ప్లాస్టిక్ నిషేధం, ఫ్లైఓవర్ వంటి తదితర అంశాలకు సంబంధించిన ప్రాజెక్ట్ వర్క్స్ బొమ్మల రూపంలో వేసి చూపించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సిస్టర్ జాయిసి, మాస్టర్ ప్రసాద్, జ్యోతిర్మయి, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

మొబైల్ అన్న క్యాంటీన్

ప్రజాశక్తి-భవానీపురం: పేదల ఆకలి తీర్చేందుకే మొబైల్ అన్న క్యాంటిన్ ద్వారా అన్నదానం నిర్వహిస్తున్నట్లు కేశినేని ఫౌండేషన్ వ్యవస్థాపకులు, టిడిపి సీనియర్ నాయకులు కేశినేని శివనాథ్ (చిన్ని) తెలిపారు. టిడిపి నాయకులు బుద్దా వెంకన్న, నాగుల్‌మీరాల ఆధ్వర్యంలో కేశినేని ఫౌండేషన్ వారిచే నడపబడుతున్న మొబైల్ అన్న క్యాంటిన్ సోమవారం 43వ డివిజన్ తెలుగు మహిళా నాయకురాలు ప్రసన్న లక్ష్మి వల్లభనేని, మాజీ కార్పోరేటర్ పత్తి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో భవానీపురం ఐరన్ యార్డ్, రామాలయం దగ్గర నిర్వహించారు. కేశినేని శివనాథ్, నాగులుమీరా అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సాదరబోయిన ఏడుకొండలు, కాంగ్రేగుల రవీంద్ర, శివాజీ, నాగోతి రామారావు, కామా దేవరాజ్, ఈగల సాంబ, పెద్ది సతీష్, పెద్ది శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రైతులకు నష్టపరిహారం కోరుతూ వినతి

ప్రజాశక్తి-గంపలగూడెం: మిర్చి పంటలు సాగు చేసి నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం రైతు సంఘాల ఆధ్వర్యంలో స్పందనలో వినతిపత్రం సమర్పించారు. జింకలపాలానికి చెందిన పది మంది రైతులు దాదాపు 60 ఎకరాల్లో మిర్చి సాగుకు నందిగామలోని రైతు నేస్తం దుకాణం నుంచి మిర్చి విత్తనాలు కొనుగోలు చేసినట్లు తెలిపారు. నకిలీ విత్తనాలు అమ్మిన విక్రయదారులపై చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ జి.బాలకృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌలు రైతుల సంఘం అధ్యక్షుడు గువ్వల సీతారామిరెడ్డి, జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు మద్దిరెడ్డి వెంకటరెడ్డి, మండల రైతు సంఘం అధ్యక్షుడు గుంటుపల్లి వీరభద్రం, సిఐటియు మండల కార్యదర్శి జానపాటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

గడపగడపకు మన ప్రభుత్వం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని 3వ సచివాలయం 6వ వార్డులో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి యువజన నాయకులు సామినేని వెంకట కృష్ణప్రసాద్‌బాబు పాల్గొని ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు వివరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కోతుల సమస్యను పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట
షేర్‌మహ్మద్‌పేట గ్రామంలో కోతుల సమస్య పరిష్కరించాలని కోరుతూ సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గ్రామ ఇన్‌ఛార్జి కార్యదర్శి నాగేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కోట కృష్ణ మాట్లాడుతూ కోతులు ప్రజలపై దాడి చేస్తున్నాయన్నారు. తక్షణమే పరిష్కరించాలని కోరారు.



టిడిపి నేత బేగ్ గృహ నిర్బంధం

ప్రజాశక్తి-వన్‌టౌన్
టిడిపి సీనియర్ నాయకులు ఎం.ఎస్.బేగ్‌ను విద్యాధరపురం పోలీస్ స్టేషన్ సిఐ గృహనిర్బంధంలో ఉంచారు. వించిపేటలోని ఆయన స్వగృహంలో సోమవారం భవానీపురం పోలీస్‌స్టేషన్ సిఐ ఎం.డి. ఉమర్, పోలీసులు గృహ నిర్బంధం చేశారు. ఇటీవల నరసాపురంలో జరిగిన సీఎం జగన్ సభలో ముస్లిం మహిళలను బుర్ఖా తీసివేసి సభకు రావాలని పోలీసులు వ్యవహరించిన తీరుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహ్మద్‌తో కలిసి జగన్ హటావో - బుర్ఖా బచావో కార్యక్రమంలో పాల్గొనేందుకు ఇంటి నుంచి బయలుదేరిన బేగ్‌ను పోలీసులు అడ్డుకున్నారు. తనను పోలీసులు గృహ నిర్బంధం చేయడం పట్ల బేగ్ తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ముస్లిం మహిళల పట్ల జగన్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ముస్తాక్ అహ్మద్‌తో కలిసి ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్‌కు ఒక మెమోరాండం ఇచ్చేందుకు బయలుదేరిన తనను పోలీసులు ఇలా గృహ నిర్బంధం చేయడం దారుణమని బేగ్ విమర్శించారు. ముస్లిం మైనార్టీల సంక్షేమం పట్ల జగన్ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని ఆయన అన్నారు. కాగా బేగ్‌ను పోలీసులు గృహనిర్బంధం చేశారని తెలుసుకున్న తెలుగుదేశం ముస్లిం మైనార్టీ నాయకులు రాష్ట్ర ముస్లిం మైనార్టీ ఉపాధ్యక్షులు అమానుల్లా ఖాన్, కార్యదర్శులు ఫైజాన్, హుస్సేన్, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు కరిముల్లా, పశ్చిమ నియోజకవర్గం అధ్యక్షులు షేక్ హబీబ్, కార్యదర్శి ఇమ్రాన్, విజయవాడ పార్లమెంట్ కో-ఆర్డినేటర్ లింగమనేని శివరాం ప్రసాద్, వాణిజ్య విభాగం కార్యదర్శి ధనేకుల వెంకట సుబ్బారావు, ఎన్టీఆర్ జిల్లా కార్యాలయ కార్యదర్శి సారిపల్లి రాధాకృష్ణ, దళితరత్న పరిశపోగు రాజేష్ తదితరులు తరలివచ్చి బేగ్‌ను పరామర్శించారు.

తహశీల్దార్ నాగేశ్వరరావుకు ఉద్యోగోన్నతి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: జగ్గయ్యపేట పట్టణ తహశీల్దార్ కె.నాగేశ్వరరావుకు డిప్యూటీ కలెక్టర్‌గా ఉద్యోగోన్నతి లభించింది. ఈ సందర్భంగా సోమవారం పట్టణంలోని ప్రభుత్వ విప్ ఉదయభాను స్వగృహంలో ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. నాగేశ్వరరావును ఎమ్మెల్యే ఉదయభాను అభినందించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు కొండపేట విద్యార్థులు

ప్రజాశక్తి-చందర్లపాడు: ఉమ్మడి కృష్ణాజిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం, విజయవాడలో నిర్వహించిన త్రో బాల్ సెలక్షన్స్ లో అండర్-14, అండర్-17 విభాగాలలో ఉమ్మడి కృష్ణాజిల్లా జట్టుకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొండపేట కు చెందిన ఆరుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. అండర్-14 విభాగంలో యం.స్పూర్తి, యన్.ఇందు, సి హెచ్.శ్రీలక్ష్మి, కె.విజయకుమార్, అండర్-17 విభాగంలో ఎ.అరుణకుమారి, ఎమ్.రాజా ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు సీతారాం తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ సనకా రామారావును ఘనంగా సత్కరించారు. అనంతరం రూ.11 వేలు విలువైన క్రీడా దుస్తులను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చావల రవిబాబు, గ్రామ పెద్దలు కందుల నాగేశ్వరావు, ఎస్ఎంసి చైర్మన్ ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

వ్యకాస రాష్ట్ర మహాసభ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-వీరులపాడు: ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభ వాల్‌పోస్టర్‌ను సోమవారం వీరులపాడులో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు వట్టికొండ పార్థసారధి మాట్లాడుతూ రైతు, వ్యవసాయ కార్మికుల సమస్యలపై రానున్న రోజుల్లో మరిన్ని పోరాటాలు చేయాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కోడూరు పిచ్చేశ్వరావు, కౌలురైతు సంఘం మండల కార్యదర్శి చాట్ల రవి, సిఐటియు మండల కార్యదర్శి లాల్ అహ్మద్, వట్టికొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఎ.కొండూరు: వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభ జంగారెడ్డిగూడెంలో జరగనున్న నేపథ్యంలో ఆ సంఘం మండల సమావేశం చైతన్యనగర్ తండాలో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్, సహాయ కార్యదర్శి పానెం ఆనందరావు మాట్లాడుతూ కిడ్నీ సమస్యపై కార్యాచరణ రూపొందే విధంగా మహాసభలో తీర్మానం చేయనున్నట్లు తెలిపారు. మండలంలో 20 గ్రామపంచాయతీల పరిధిలో 15 గిరిజన తండాలలో వేలాది మంది కిడ్నీ సమస్యతో బాధపడుతున్నారని తెలిపారు. సమావేశంలో జిల్లా కమిటీ సభ్యురాలు భుక్యా జమలమ్మ భుక్యా రంగమ్మ, ఘమ్మీ సావిత్రి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ఎ.కొండూరులో పోస్టర్‌ను విడుదల చేస్తున్న కోట కళ్యాణ్

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు: డిసెంబర్ 8, 9, 10 తేదీల్లో పశ్చిమగోదావరి జిల్లా జంగారెడ్డిగూడెంలో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని నాయకులు పిడిమర్తి బాబు, సిఐటియు మండల కార్యదర్శి దారా నాగేశ్వరరావు కోరారు. మహాసభకు సంబంధించిన గోడపత్రికను సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు ధనమ్మ, స్టాలిన్, కొండలు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం మొత్తం కొనుగోలు చేయాలని వినతి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

ఖరీఫ్ పంట దిగుబడి పండిన ధాన్యం మొత్తం కొనుగోలు జిల్లాలో రైతులు, కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, ఆకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ సోమవారం ఎపి కౌలు రైతు,రైతు సంఘాల కృష్ణాజిల్లా కమిటీలు ఆధ్వర్యంలో జిల్లా కలక్టర్ ను కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సంవత్సరం వాతావరణ అనుకూల పరిస్థితుల వలన ఖరీఫ్ లో ధాన్యం దిగుబడి ఆశాజనకంగా ఉందని ఈ స్థితిలో ప్రభుత్వం ధాన్యం కొనుగోలులో దళారులు, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ఆర్ బికెలు, కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధరకు కొనటం రైతులకు ఊరటనిచ్చే అంశమే అని కానీ ఎకరానికి 26 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేయటం తగదని అన్నారు. మిగిలి ధాన్యం తక్కువ ధరకు మధ్యవర్తులకు, దళారులకు అమ్ముకోవలసి వస్తుందని దీనిని అవకాశంగా తీసుకున్న వారు రూ వెయ్యి, పదకొండు వందల రూపాయలకో అడుగుతు న్నారన్నారు. గత సంవత్సరం 30 క్వింటాళ్ల వరకు ప్రభుత్వం కొనుగోలు చేసిందని ఆ రకంగా ఈ సంవత్సరం కూడా పంట మొత్తం కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. రైతు భరోసా కేంద్రాలలో గోనె సంచులు, టెక్నికల్ అసిస్టెంట్లను అందుబాటులో ఉంచి, కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. వాతావరణం లో మార్పులు, వర్షాలు పడే అవకాశం ఉన్నందు వలన పరదాలు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచి తెమ శాతంతో సంబంధం లేకుండా కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరిసెట్టి నాగేశ్వరరావు, ఎం. శివరామ ప్రసాద్,కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి.రంగారావు, సి హెచ్ శ్రీహరి,బి వి,శ్రీనివాసరావు,ఎల్ రాంబాబులు ఉన్నారు.

కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న రైతు సంఘాల నాయకులు

షష్టి కళ్యాణ మహోత్సవాలు

ప్రజాశక్తి-మోపిదేవి

మోపిదేవి శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి మార్గశిర షష్టి మహొత్సవాలు చల్లపల్లి ఎస్టేట్ దేవాలయాల సహాయ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు పర్యవేక్షణలో సోమవారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. కళ్యాణ మహొత్సవాలలో భాగంగా మొదటి రోజైన సోమవారం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని పెండ్లి కుమారునిగా అలంకరించి ఆలయ ప్రధాన అర్చకులు బుద్దు పవన్ కుమార్ శర్మ బ్రహ్మత్వం లో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ తరపున శ్రీ స్వామి వారికి అమ్మవార్లకు చల్లపల్లి స్టేట్ దేవాలయాల సహాయ కమిషనర్ ఎన్ సూర్య చక్ర ధర రావు పట్టు వస్త్రాలు తీసుకొని వచ్చి ఆలయ ప్రధాన అర్చకులు బుద్దు పవన్ కుమార్ శర్మకు అందజేశారు.ఆలయ వేద పండితులు నవుడూరి విశ్వనాథ సుబ్రహ్మణ్య శర్మ, యాగ్నిక బ్రహ్మ కొమ్మూరు ఫణికుమార్ శర్మల బ్రహ్మత్వంలో వేద మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఏడు గంటలకు విఘ్నేశ్వర పూజ ,అంకురారోపణ, వాస్తు పూజ, బలిహరణ, నీరాజనం మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదములు అందజేశారు.ఈ కార్యక్రమంలోఅర్చకులు సతీష్ శర్మ, విరూప్ శర్మ, మణిదీప్ శర్మ,ఫణి శర్మ, అర్చకులు, ఆలయ సూపరింటెంట్ బి.సత్యనారాయణ, ఆలయ అధికారులు టి చెన్నకేశవ,టి రామకష్ణ, టి వెంకటేశ్వరరావు, పి నాగరాజు ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

పురస్కారం అందుకుంటున్న రాధికారాణి

రాధికారాణికి రాష్ట్ర ప్రతిభా పురస్కారం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

కళామిత్ర మండలి తెలుగు లోగిలి, ఒంగోలు వారు ఆదివారం 16వ వార్షికోత్సవ వేడుకలను ఒంగోలులో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రచనా రంగంలో రాణిస్తున్న పలువురు సాహితీ వేత్తలను పురస్కారాలతో గౌరవించారు. పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్ కు జీవన సాఫల్య పురస్కారం, తెలంగాణ, మహారాష్ట్ర, కర్నాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ లనుండి ఒక్కొక్కరికి జాతీయ పురస్కారాలు, పదమూడు జిల్లాల వారికి జిల్లాకు ఒకరు చొప్పున రాష్ట్ర పురస్కారాలు అందజేశారు. మచిలీపట్నానికి చెందిన ప్రముఖ రచయిత్రి గుడిపూడి రాధికారాణి కష్ణాజిల్లా నుండి ఎంపికై పురస్కారం అందుకున్నారు. బాలసాహిత్య రచయిత్రి, పద్య,గజల్,పలు ప్రక్రియల కవయిత్రి అయిన రాధికారాణి గూడూరు జడ్పీ హైస్కూలులో మేథ్స్ టీచర్‌గా చేస్తున్నారు. కళామిత్ర అధ్యక్షులు డా.నూనె అంకమ్మారావు, అవార్డ్స్ కమిటీ ఛైర్మన్ శ్రీమతి తేళ్ళ అరుణలకు ఆమె కతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందినందుకు గుడిపూడి రాధికరానికి మచిలీపట్నం సాహితీ మిత్రులు సంస్థ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ, తెలుగు భాష ఉద్యమ సమైక్య అధ్యక్షులు పైడిపాటి రాందేవ్ కార్యదర్శి పోతురాజు ఇతర సాహిత్య సంస్థలు బావ తరంగణి ఎడిటర్ భవిష్య అభినందనలు తెలియజేశారు.

'ఇదేం ఖర్మ'పై అవగాహన

ప్రజాశక్తి-పెడన : స్థానిక టిడిపి కార్యాలయంలో సోమవారం 'ఇదేంఖర్మ' కార్యక్రమంపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఇంఛార్జి కాగిత కష్ణప్రసాద్ మాట్లాడుతూ మన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి ప్రోగ్రామ్ ను మన అందరం కలిసి విజయ వంతం చేయాలని అన్నారు. నియోజక వర్గ అబ్జర్వర్ సాధరబోయిన ఏడుకొండలు, పెడన జెడ్పీటీసీ వెంకట నగేష్, కత్తివేన్ను మండలం టీడీపీ అధ్యక్షుడు ఒడుగు తులసీరావు, బంటుమిల్లి మండల పార్టీ అధ్యక్షుడు కూనపురెడ్డి వీరబాబు, రూరల్ మండలం టీడీపీ అధ్యక్షుడు శలపాటి వీరప్రసాద్, టౌన్ పార్టీ అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య గూడూరు మండలం పార్టీ అధ్యక్షుడు పోతన లక్ష్మి నరసింహ స్వామీ పాల్గొన్నారు.

పరిశ్రమల ఏర్పాటుకు కృష్ణాజిల్లా అనువైన ప్రాంతం : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

పరిశ్రమల ఏర్పాటుకు కృష్ణాజిల్లా అన్ని విధాలా అనువైన ప్రదేశమని, పరిశ్రమలు నెలకొల్పే వారికి రాయితీలు ఇస్తామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు. సోమవారం తన చాంబర్ లో జిల్లా పరిశ్రమలు, ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ సభ్యులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న కాలంలో బందరు పోర్టు నిర్మాణంతో ఈ జిల్లా అభివద్ధి చెందనున్నదని, పరిశ్రమల ఏర్పాటుకు ఇదొక మంచి అవకాశమన్నారు. రోడ్ల అనుసంధానం, వనరులు అందుబాటులో ఉన్నాయని, పరిశ్రమలు ఏర్పాటు చేసే వారికి రాయితీలు కల్పించడంతో పాటు సింగిల్ విండో పోర్టల్ ద్వారా అనుమతులు ఇస్తామన్నారు. వీరపనేని గూడెం, చల్లపల్లి, మల్లవల్లి వంటి ప్రాంతాలలో ఇండస్ట్రియల్ ఎస్టేట్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్(పీఎంఈజీపీ) ద్వారా రూ.50 లక్షల యూనిట్ కాస్ట్ తో 35 శాతం వరకు సబ్సిడీ ఇస్తామని తెలిపారు. వైయస్ఆర్ జగనన్న బడుగు వికాశం పథకంతో ట్రాన్స్పోర్టేషన్, మాన్ ఫ్యాక్చరింగ్ సెక్టార్లకు 45 శాతం ఇన్వెస్ట్మెంట్ సబ్సిడీతో పాటు ఇతర రాయితీలు కల్పిస్తామన్నారు. క్లస్టర్లుగా ఏర్పాటు చేసుకొనే సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు 95 శాతం గ్రాంట్తో రాయితీ కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామికవేత్తలకు ప్రోత్సహి స్తుందన్నారు. ఇప్పటి వరకు 43 మంది దరఖాస్తుదారులకు రూ.1.81 కోట్లను మంజూరు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. నిరుద్యోగ యువత, పారిశ్రామిక ఔత్సాహి కులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివద్ధి చెందాలని కలెక్టర్ కోరారు. మచిలీపట్నంలో బంగారం, వెండి నగల తయారీ పరిశ్రమల ఏర్పాటుకు వెయ్యి చదరపు మీటర్ల స్థలం ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా పరిశ్రమల ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీకి సూచించారు.ఈ సమావేశంలో ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ఆర్. వెంకట్రావ్, ఏపీ ఎంఎస్ఎంఈ డవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ లక్ష్మీ, ముతా ఏపీ శివ నారాయణ రెడ్డి, డిపిఓ నాగేశ్వరనాయక్. మున్సిపల్ కమీషనర్ చంద్రయ్య, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ సరస్వతి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాషా

కృష్ణాజిల్లా జెసిగా అపరాజిత సింగ్ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి- కలెక్టరేట్ (కృష్ణా)

కృష్ణాజిల్లా నూతన జాయింట్ కలెక్టర్‌గా 2019 బ్యాచ్ కు చెందిన డా.అపరాజిత సింగ్ సిన్ వర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సోమవారం కలెక్టరేట్ కు విచ్చేసిన ఆమె తొలుత జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషాతో పాటు జిల్లా పూర్వ జాయింట్ కలెక్టర్ డా.ఆర్. మహేష్ కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారుల సహకారంతో జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లనున్నట్లు తెలిపారు. సీసీఎల్ఏ కార్యాలయంలో విజలెన్స్ జాయింట్ సెక్రటరీగా పనిచేస్తున్న డా.అపరాజిత సింగ్ను జిల్లా జాయింట్ కలెక్టర్ గా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. డిఆర్వో ఎం. వెంక టేశ్వర్లు, ఆర్డీఓ ఐ.కిషోర్, బందరు తహసీల్దార్ డి. సునీల్ బాబు. నూతన జాయింట్ కలెక్టర్ కు స్వాగతం పలికారు.

ఎస్‌సిల సంక్షేమం, అభివృద్ధి పథకాలను పునరుద్ధరించాలి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : గతంలో అమలులో ఉన్న ఎస్సీల సంక్షేమ, అభివద్ధి పథకాలు పునరుద్దరించాలని డిమాండ్ చేస్తూ దళిత హక్కుల పోరాట సమితి కృష్ణాజిల్లా శాఖ ఆధ్వర్యంలో అఖిల పక్ష నాయకులు జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు కు వినతి పత్రం అందజేశారు. రాజ్యాంగం కల్పించిన అనేక చట్టాల ద్వారా దళితులకు వచ్చిన సంక్షేమ, అభివద్ధి పథకాలు వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిలుపుదల చేసిందన్నారు. గత మూడు సంవత్సరాల నుండి 20 రకాల పథకాలు అమలు కానందున రాష్ట్రంలో 17శాతంగా ఉన్న దళిత యువకులు, మహిళలు, నిరుద్యోగులు, ఉపాధికి దూరమవుతూ అభివృద్ధిలో ఆమడదూరంలో ఉన్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి గతంలో దళితులకు ఉన్న సంక్షేమ, అభివద్ధి పథకాలకు నిధులు కేటాయించి పురుద్దరించాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి, లింగం ఫిలిఫ్, జిల్లా ఉపాధ్యక్షులు కరపాటి సత్య నారాయణ, సిపిఎం నగర కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం, టిడిపి ఎస్‌సి సెల్ నాయకులు చిట్టురి యువరాజు, దళిత నాయ కులు గుమ్మడి విద్యాసాగర్, బురకా బాలాజీ, డి.సంగీతలు ఉన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి : డిఎస్‌పి

ప్రజాశక్తి-పమిడిముక్కల : విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో కూడా రాణించాలని, ఆటలు ఆరోగ్యానికి ఏకాగ్రతతో చదువుకోవడానికి క్రమశిక్షణకు ఎంతో ఉపయోగపడతాయని అవనిగడ్డ డిఎస్‌పి మహమ్మద్ బాషా అన్నారు. సోమవారం పమిడిముక్కల మండలంలోని ఉన్నత పాఠశాలలో సీఎం కప్పు హాకీ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో విజేతలకు బహుమతులు ముఖ్యఅతిథిగా హాజరైన డిఎస్‌పి బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ ఉండే క్రమశిక్షణ కలిగి ఉండాలని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేశవ నారాయణ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో పమిడిముక్కల మండల పరిషత్ అధ్యక్షురాలు కాసాని వేద సుప్రజ, జిల్లా క్రీడల అభివద్ధి అధికారిణి ఝాన్సీలక్ష్మి, స్కూల్ గేమ్స్ అధ్యక్షులు తోట అజయ్ కుమార్, ఉపాధ్యాయులు రమేష్, రామకష్ణ, వ్యాయామ ఉపాధ్యాయులు వరలక్ష్మి, జవహర్, పమిడిముక్కల పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న డీఎస్‌పి, తదితరులు

రూ.35.65 లక్షలతో అభివద్ధి పనులకు రూపకల్పన

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : మండలంలో రూ. 35.65 లక్షలతో అభివద్ధి పనులు చేపట్టనున్నారు. ఈ మేరకు మండల పరిషత్ అధికారులు అంచనాలు రూపొందించారు. ఈఅంచనాలను డిసెంబరు 1న జరిగే మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ చెన్ను ప్రసన్న కుమారి ప్రవేశ పెట్టనున్నట్లు ఎంపిడిఓ భార్గవి చెప్పారు. కొత్తూరు తాడేపల్లిలో రూ.6లక్షలు, రామవరప్పాడులో రూ.4.20 లక్షలు, గొల్లపూడిలో రూ.25.45 లక్షలతో అభివద్ధి పనులు చేపట్టేలా అంచనలు రూపొందించారు. 1న జరిగే మండల సమావేశానికి సభ్యులంతా హాజరు కావాలని ఎంపీడీఓ భార్గవి కోరారు.

'ఠాగూర్'లో పూలే వర్ధంతి

ప్రజాశక్తి - విజయవాడ : మహాత్మ జ్యోతి రావు పూలే 132వ వర్ధంతి కార్యక్రమాన్ని ఎంజి రోడ్డులోని ఠాగూర్ స్మారక గ్రంధాలయంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి కష్ణాజిల్లా గ్రంధాలయం సంస్థ చైర్‌పర్సన్ తిప్పరమల్లి జమల పూర్ణమ్మ హాజరై పూలె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న ఎంఇఒ కనక మహాలక్ష్మి

'సెయింట్ థెరిసా'లో ఎగ్జిబిషన్

ప్రజాశక్తి - పెనమలూరు : మండలంలోని కానూరు సెయింట్ థెరిసా స్కూల్‌లో సోమవారం ఆర్ట్స్ అండ్ సైన్స్ ఎగ్జిబిషన్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెనమలూరు మండల విద్యాశాఖాధికారి కనకమహాలక్ష్మి హాజరై ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్లాంటేషన్, లైట్‌హౌస్, పర్యావరణం, ప్లాస్టిక్ నిషేధం, ఫ్లైఓవర్ వంటి తదితర అంశాలకు సంబంధించిన ప్రాజెక్ట్ వర్క్‌లను బొమ్మల రూపంలో వేసి చూపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సిస్టర్ జాయిసి, మాస్టర్ ప్రసాద్, జ్యోతిర్మయి, ప్రతాప్ పాల్గొన్నారు.

కార్మికుల కనీస వేతనం పెంచాలి

సిఐటియు పెనమలూరు మండల మహాసభలో వై.నరసింహారావు

నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా లక్ష్మీప్రసన్న, త్రిమూర్తులు ఎన్నిక

ప్రజాశక్తి - పెనమలూరు : కార్మికులకు కనీస వేతనాన్ని రూ.26 వేలు చెల్లించాలని సిఐటియు కృష్ణాజిల్లా నాయకులు వై.నరసింహారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఐటియు పెనమలూరు మండల 8వ మహాసభ పోరంకిలోని విజ్ఞాన భారతి పబ్లిక్ స్కూల్లో వై.సరళ అధ్యక్షతన జరిగింది. ముందుగా సంఘ పతాకాన్ని సీనియర్ మున్సిపల్ వర్కర్ బెంజిమెన్ ఆవిష్కరించారు. కరోనా కారణంగా చనిపోయిన కార్మికులు కోసూరి రాఘవయ్య, మంచం శ్రీనివాసరావు చిత్రపటాలకు నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మహాసభలో వై.నరసింహారావు ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ కనీస వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు. తమ సమస్యల పరిష్కారానికి కార్మికులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

మహాసభలో మాట్లాడుతున్న వై.నరసింహారావు

నూతన కమిటీ ఎన్నిక

అనంతరం 21 మందితో మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా వై.లక్ష్మీప్రసన్న, ఉప్పాడ త్రిమూర్తులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా కె.మస్తాన్‌వలి, వై.సరళి, సహాయ కార్యదర్శులుగా షేక్ ఖాసీం, ఝాన్సీ, కోశాధికారిగా బి.రాణిని ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా ఎన్.శాంతిరాజు, బి.శ్రీనివాసరావు, రేవతి, ఇందిరా, సుజాత అరుణ, వెంకటరమణ,కె.ప్రసాద్ బుడ్డియ్య, అయ్యప్ప, రత్న కరుణ, కుమారి, ఎస్‌కె.షకీలా, సిహెచ్.రాంబాబు, రాధాకష్ణ, రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

మొదటి పేజీ తరువాయి

రాజధానిలో 'నిశ్శబ్దం' !

మూడు రాజధానులు, సిఆర్‌డిఎ చట్టం రద్దు బిల్లులను ఉపసంహరించుకుంటున్నట్టు అసెంబ్లీలో ప్రకటించారు. ప్రభుత్వం వ్యూహాత్మకంగా ఈ నిర్ణయం తీసుకుంది. మార్చిలో హైకోర్టు తీర్పు మేరకు రాజధానిని అభివృద్ధి చేయకుండా మళ్లీ మూడు రాజధానుల నినాదాన్ని అందుకున్నారు. రైతులు చేస్తున్న ఉద్యమానికి అధికారంలో వైసిపి తప్ప మిగిలిన అన్ని పార్టీలూ రైతుల ఉద్యమానికి మద్దతు పలికాయి. అయితే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ద్వంద్వ వైఖరి ప్రదర్శించింది. ఢిల్లీని తలదన్నే రాజధానిని నిర్మిస్తామని 2015 అక్టోబరు 22న అమరావతి శంకుస్థాపన సందర్భంగా ప్రకటించిన ప్రధాని నరేంద్ర మోడీ...ఇంత వరకు ఆ ప్రకటనకు తగ్గట్లుగా వ్యవహరించలేదు. అమరావతి రాజధాని విషయంలో తమ ప్రమేయం లేదని, ఇది రాష్ట్ర ప్రభుత్వ అంశమని హైకోర్టులో మూడు దఫాలుగా అఫిడవిట్ దాఖలు చేసిన కేంద్ర హోం శాఖ...రాజకీయంగా మాత్రం రైతులకు మద్దతు పలుకుతున్నట్లు ప్రచారం చేసుకుంటోంది. ఈ విషయంలో బిజెపి ద్వంద్వ వైఖరి అవలంభిస్తోందని రాజధాని ప్రాంత రైతుల అభిప్రాయంగా ఉంది. రాజధానిగా అమరావతి కొనసాగింపుపై అన్ని రాజకీయ పార్టీల నుంచి హైకోర్టు అభిప్రాయాలు సేకరించింది. ఆ తర్వాత అనూహ్యంగా హైకోర్టు ఇచ్చిన తీర్పు రైతులకు ఊరట కల్పించింది. హైకోర్టు తీర్పుపై స్టే ఇవ్వాలని ఆరు నెలల తర్వాత రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ నేపథ్యంలో కొన్ని అంశాలపై సుప్రీంకోర్టు స్టే విధించడంతో రాజధాని ప్రాంతంలో నిశ్శబ్ద వాతావారణం నెలకొంది.

రైతన్నకు ప్రభుత్వం అండ

2021 ఖరీఫ్ లోని 23,954 మంది రైతులకు రూ.4.09 కోట్లు, గత ప్రభుత్వంలో జమ కాని 21,764 మంది రైతుల ఖాతాలకు రూ.4.68 కోట్లు చెల్లింపులు చేస్తున్నట్లు చెప్పారు. పంట నష్టపరిహారం కింద హెక్టారుకు రూ.15వేల చొప్పున జిల్లాలోని 1592 మంది రైతులకు రూ.120.85 కోట్లు నష్టపరిహార పెట్టుబడి రాయితీ, 55,765 మంది రైతుల ఖాతాలలో రూ.10.71 లక్షల వైయస్సార్ సున్నా వడ్డీ, పంట రుణాల రాయితీ జమ కానున్నట్లు వివరించారు. విజయవాడ కలెక్టరేట్లో కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ జిల్లాలో 25 వేల 928 మంది రైతులకు 6 కోట్ల 63 లక్షల 17 వేల పంట రుణాల వడ్డీ రాయితీ లబ్ది చేకూర్చినట్లు తెలిపారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్‌లో కురిసిన అకాల వర్షాల వల్ల నష్టపోయిన 674 మంది రైతులకు రూ.55.08 లక్షలు నేరుగా వారి ఖాతాలలో పెట్టుబడి రాయితీ జమ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ మల్లాదివిష్ణువర్ధన్, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డిప్యూటి మేయర్ బెల్లం దుర్గ, అవుతు శైలజరెడ్డి, విశ్వబ్రహ్మణ చైర్మన్ తోలేటి శ్రీకాంత్, గౌడ కార్పొరేషన్ చైర్మన్ యం శివరామకృష్ణ, జిల్లా గ్రంథాలయ చైర్‌పర్సన్ తిప్పలమల్లి జమల పూర్ణమ్మ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి యం విజయభారతి పాల్గొన్నారు.

ఇళ్లు తొలగించకుండా రక్షణ గోడ నిర్మాణం

రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ముందుకు వచ్చిందని, దీని పనులు సత్వరమే ప్రారంభించాలని అన్నారు. ఆరు దశాబ్దాల నుంచి రణదివెనగర్ తదితర ప్రాంతాల్లో పేదలు నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్నారన్నారు. వరదలు వచ్చిన ప్రతి సందర్భంలో పలు రూపాల్లో ప్రజలు నష్టపోవాల్సి వస్తోందన్నారు. సిపిఎం, ప్రజా సంఘాల ఆందోళనల నేపథ్యంలో రిటైనింగ్ వాల్ నిర్మాణానికి పూనుకుంటోందన్నారు. అయితే ఈ పేరుతో అక్కడ ఉన్న ఇళ్లను తొలగించేందుకు అధికారులు పూనుకుంటున్నట్లు స్థానికుల్లో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయన్నారు. ఇళ్లు తొలగించిన తర్వాత రిటైనింగ్ వాల్ నిర్మాణం ఎవరికోసమని ప్రశ్నించారు. ఇక్కడ నివసించే వారికి ఇళ్లతోపాటుగా జీవనోపాధి ఉంటుందన్నారు. వారి ఇళ్లు తొలగిస్తే ఉన్న కొద్దిపాటి ఉపాధినీ కోల్పోయి రోడ్డున పడే ప్రమాదం ఉందన్నారు. రాణిగారితోటలో ఇదే పరిస్థితి తలెత్తిందన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మించే ముందు స్థానికులతో, రాజకీయపక్షాలతో చర్చించకుండా ఏకపక్షంగా పనులకు దిగడంతో ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయన్నారు. ఇప్పటికైనా ప్రజలతో ఒక ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి, వారిసందేహాలను నివృత్తి చేయాని కోరారు. దీనిపై కలెక్టర్ డిల్లీరావు స్పందిస్తూ రిటైనింగ్ వాల్ నిర్మాణ సమయంలో స్థానికులకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా చేస్తామని హామీనిచ్చారు. నది పక్కన గోడ నిర్మాణం జరిగే దగ్గర నుంచి రణదివెనగర్ వైపు 25 మీటర్ల పరిధిలో అలైన్‌మెంట్ చేశారని, దానికనుగుణంగా నిర్మాణం జరుగుతుందని అన్నారు. అలైన్‌మెంట్ పరిధిలో ఏమైనా అడ్డుగా ఉంటే ప్రత్యామ్నాయం చూపాకే తొలగిస్తామన్నారు. రణదివెనగర్‌లో పందుల బెడద లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం తూర్పు సిటీ నాయకులు పుప్పాల కృష్ణ, నాయకులు కోరాడ రమణ, కె.లక్ష్మీనారాయణ, శివాజి, బీరాబి, ఎ.లక్ష్మణకుమార్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

గన్నవరం కార్యదర్శి సస్పెన్షన్

ప్రజాశక్తి - గన్నవరం : గన్నవరం గ్రామపంచాయతీ కార్యదర్శి నక్కా రాజేంద్రవరప్రసాద్‌పై సస్పెన్షన్ వేటుపడింది. గ్రామపంచాయతీ నిధులను దుర్వినియోగం చేసినందుకుగాను క్రమశిక్షణ చర్యల్లో భాగంగా ఆయనను విధుల నుండి తొలగిస్తూ పంచాయతీరాజ్ కమిషనర్ సోమవారం ఉత్తర్వులు జారీచేశారు. గ్రామపంచాయతీలో పెద్దఎత్తున్న అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని రెండునెలల క్రితం మాజీ సైనిక ఉద్యోగి రవికుమార్, పాలకవర్గ సభ్యులు, ఎంపిటిసిలు 'స్పందన'లో కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషాకు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు డిపిఒ నియమించిన గుడివాడ డిఎల్‌పిఒ నేతత్వంలోని కమిటీ ఇటీవల విచారణ జరిపి నివేదిక సమర్పించింది. గ్రామ సర్పంచ్ నిడమర్తి సౌజన్యతో కలిసి ఇఒ రాజేంద్రవరప్రసాద్ రూ.1.59 కోట్లు దుర్వినియోగం చేసినట్లు నివేదికలో పేర్కొన్నారు. నిధుల దుర్వినియోగంలో సర్పంచ్, ఇఒలను చేరో రూ.79 లక్షల చొప్పున బాధ్యులను చేశారు. ఇఒ రాజేంద్రవరప్రసాద్‌పై క్రమశిక్షణా చర్యల నిమిత్తం కలెక్టర్ రంజిత్ బాషా పంచాయతీరాజ్ కమిషనర్‌కు నివేదిక సమర్పించారు. దీంతో ఇఒను సస్పెండ్ చేస్తూ పంచాయతీరాజ్ కమిషనర్ కోన శశిధర్ ఉత్తర్వులు జారీ చేశారు.

SHORT TENDER NOTICE FOR 6 PERSONS LIFT

Tenders are called for to supply & install lift with 6 passengers at Red Cross Bhavan, Eluru. The ceiled tender covers should be addressed to the Joint Collector & President, DPC, IRCS, Collectorate, Eluru. So as to reach the office on or before 05-12-2022 at 5 P.M. which will be opened in the presence of all in Chambers of JC, Collectorate, Eluru.

CHAIRMAN, IRCS, Eluru District Branch, Eluru.

IN THE COURT OF THE MVACT CUM CHIEF JUDGE CITY CIVIL COURT AT :: HYDERABAD

O.P.No. 2838 of 2021

Between :

Y. Kameswara Rao and Others .... Petitioner

AND

APSRTC and Others .... Respondents

To,

M. Naresh S/o. Daveedu Aged Major, Occ : Driver, R/o. 16-8, Ashok Nagar, Tiruvuru, Krishna Dist.

Please take notice that the above petitioner had filed the case for grant of compensation for the death of by name Y.Sathyanarayana in a motor vehicle accident which occurred on 11-10-2021 under the limits of P.S. Mylavaram.

The above case is posted to **28-12-2022** at 10-30 AM for your appearance and counter. If you fail to appear before this Hon'ble Court.on specified date and time either on person or through an advocate, else the case will be decided exparte.

(BY ORDER OF THE COURT)

A. ANAND REDDY
D. VENKAT RAMANA
Advocates
Counsels for the petitioners
Office : Flat No.212, Jamuna Towers, Opp. Yashoda Hospital, Malakpet, Hydeerabad-500 036.
Cell : 9848052455, 9848051707

దస్తావేజులు పోయినవి

మచిలీపట్నం నగరపాలక సంస్థ 31.వ.డివిజన్ డోర్ నెం:1/985,శారదానగర్ కాపురస్తుడు రాంపురపు జనార్దన్ రావు (తండ్రి) రాంపురపు వందనం కు చెందిన దస్తావేజులు పోయినవి.మచిలీపట్నం మండలం, బందరు వెస్ట్ మున్సిపల్ లిమిట్స్ లోపల ఏరియాలో గల రీ సర్వే నెంబర్ 373/1 మున్సిపల్ వార్డు నెం. 1లోని య. 0-03 సెంట్లు లేదా చ.గ.145.2 స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలము దస్తావేజులు నెం. 2423 గల ఒరిజినల్ దస్తావేజులు నవంబర్ 21. 2022 వ తారీకున బైకుపై శారదా నగర్ నుండి రిజిస్టర్ ఆఫీస్ కి వెళుతుండగా మార్గమధ్యంలో పోయినవి దొరికిన వారు ఈ ఫొన్ 92908 80074 నెంబర్ ని సంప్రదించగలరు వారికి తగిన పారితోషము ఇవ్వబడును.

ఇట్లు
రాంపురపు జనార్దన్ రావు
శారదానగర్
మచిలీపట్నం, కృష్ణాజిల్లా

పాస్‌పోర్టు పోయినది

వీరమాచనేని రాజీవ్, తండ్రి : మల్లిఖార్జునరావు, హిందూ, వయస్సు 47 సం॥లు, R/o డోర్ నెం.59ఎ-21/3-9, విజయనగర కాలనీ, ఆటోనగర్, విజయవాడ-07. అను నా యొక్క పాస్‌పోర్టు Pass port bearing No.L6475580 నెంబర్ గల పాస్‌పోర్టు పోగొట్టుకున్నాను. ది.27-11-2022న నేను విజయవాడ ఎయిర్‌పోర్టు నుండి ఆటోనగర్‌లోని విజయనగర్ కాలనీలోని మా ఇంటికి టాక్సీలో వచ్చాను. ఇంటికి వెళ్ళి చూసుకోగా నా పాస్‌పోర్టు కనిపించలేదు. వెంటనే నేను ప్రయాణించిన మార్గంలో, ఇతర ప్రదేశాల్లో వెతికాను. ఎక్కడా కనిపించలేదు. కావున నా పాస్‌పోర్టు ఎవరికైనా దొరికిన యెడల ఈ పై అడ్రస్‌కు తెలియజేయగలని ప్రార్థిస్తున్నాను.

ఇట్లు
వీరమాచనేని రాజీవ్,
R/o డోర్ నెం.59ఎ-21/3-9,
విజయనగర కాలనీ,
ఆటోనగర్, విజయవాడ-07
సెల్ : 7095144789.

మహారాజ శ్రీ నందిగామ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

Os no 380/2021

Between:-

కాసుల సుబ్బారావు ...వాది

And

గొల్లపూడి రామ తారకం వగైరాలు ...ప్రతివాదులు

To

ప్రతివాదులు:

గొల్లపూడి రామ తారకం, భర్త అప్పారావు (లేటు),
గొల్లపూడి రాజేష్, తండ్రి అప్పారావు (లేటు),
బోడపాటి చైతన్య, D/o అప్పారావు (లేటు),
ఆర్/ఓ గుడ్ విల్ రెసిడెన్సీ, ప్లాటు నెం.404,
టిటిడి కళ్యాణ మండపం రోడ్డు, నందిగామ.

పై నెంబరు దావాలో ప్రతివాదులు అయిన మీకు పై కోర్టు నుండి అనేక పర్యాయములు సమన్లు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు నోటిసు నిమిత్తం ది.1-12-2022న వాయిదా అయి ఉన్నది. ఆ రోజు ఉదయం గం.10.30.ని.లకు మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు నకు హాజరు అయి మీ వాదనలు వినిపించవలసి యున్నది. లేనిచో మీ పరోక్ష మందు దావా తీర్మానించగలరని ఇందు మూలంగా మీకు తెలియ చేయటమైనది.

వాయిదా తేది:1-12-2022

నందిగామ
27-11-2022

పి.రామచంద్రారెడ్డి,
వాది తరపు న్యాయవాది,
నందిగామ.

నోటీసు

మహారాజశ్రీ ప॥గో॥జిల్లా, ఏలూరు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో

M.V.O.P.No. 865/2018

బిట్వీన్:

పోతర్లంక పెద్ద కోటేశ్వరరావు వగైరా **...పిటీషనర్లు**

VS

యనమల శంకర్ వగైరా **...రెస్పాండెంట్లు**

టు: ఆర్-2:

మారం భరద్వాజ్, తండ్రి: రామకృష్ణ, CNG AP 16 TH 0220 ఆటో ఓనర్, కొత్త హరిజనవాడ, వుయ్యూరు, కృష్ణా జిల్లా.

పై నెంబరు గ్రంధములో మీరు పై కోర్టులో **ది.15-12-2022న ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలయును.** లేని ఎడల మీ పరోక్షమున కేసు తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(By Order PDJ)

ఏలూరు తుకారం
అడ్వకేట్, ఏలూరు.

బహిరంగ చర్చకు సిద్ధం

● తప్పుని చెబితే బహిరంగ క్షమాపణ చెబుతా ● అవనిగడ్డ ఎంఎల్ఎ రమేష్ బాబు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమేష్‌బాబు

ప్రజాశక్తి-అవనిగడ్డ

అందరినీ గౌరవించే సంస్కృతి వైఎస్ఆర్సిపి పార్టీదని, చల్లపల్లి సర్పంచ్ కృష్ణకుమారితో తాను మాట్లాడిన మాటలు తప్పని చెబితే బహిరంగ క్షమాపణ చెబుతానని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రోగులకు వైద్య సేవలు అందించే 104 వాహనాన్ని ఐదు నిమిషాలు కూడా ఉండనీయకుండా బయటకు పంపేశారని డాక్టర్లు చెప్పడంతో ఇది ఎంతవరకు సమంజసం.. నువ్వు చేసింది చాలా తప్పు అని చెప్పానే గాని ఎక్కడ అవమానపరిచేలా ప్రవర్తించలేదన్నారు. ఎన్టీఆర్ విగ్రహం ఒకటే పెట్టాలని మిగిలిన విగ్రహాలు పెట్టొద్దని తీర్మానం చేసిన విషయంలో మాట్లాడుతూ ఇది సమంజసం కాదని, నువ్వు చేసింది తప్పని అన్నానని అన్నారు. ఇందులో సర్పంచిని కించపరిచింది అవమాన పరిచింది ఏమీ లేదని చెప్పారు. నియోజకవర్గంలో టిడిపి భూస్థాపితం అవుతుండడంతో దిక్కుతోచని ఆ పార్టీ వారు ప్రతి చిన్న విషయానికి మీచి రాజకీయాలు చేస్తున్నా రన్నారు. సర్పంచ్ కృష్ణకుమారితో తాను మాట్లాడిన వీడియో ఉందని ఏకుల సంఘ నాయకులు వచ్చిన బహిరంగ చర్చకు సిద్ధమేనని అన్నారు. తాను మాట్లాడింది తప్పని చెబితే బహిరంగ క్షమాపణ చెప్పడానికి సిద్ధంగా ఉన్నానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. నువ్వు అనే మాట ఎవరిని కించిపరిచేది అవమానపరిచేది కాదని, వాడుక పదం అని ఎమ్మెల్యే చెప్పారు. కావాలనే టిడిపి నాయకులు రాద్ధాంతం చేస్తున్నారని అన్నారు. ఇది జరిగిన తర్వాత కూడా జడ్పీ చైర్ పర్సన్, సర్పంచ్, తాను కలసి జడ్పీ హైస్కూల్లో పర్యటించామని, అప్పుడు కూడా ఎలాంటి అభ్యంతరం వ్యక్తం చేయని సర్పంచ్ మరుసటి రోజు గాంధీ విగ్రహం ముందు కూర్చుని నిరసన తెలియజేయడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఈ సమావేశంలో పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు నాగాలాండ్ అవనిగడ్డ జడ్పిటిసిలు మోకా బుచ్చిబాబు చింతలపూడి లక్ష్మీనారాయణ మండల పార్టీ కన్వీనర్లు భోగాది శేషగిరిరావు రేపల్లె శ్రీనివాసరావు రాజశేఖర్ స్వామి ఆలయ అభివద్ధి కమిటీ చైర్మన్ సింహాద్రి రామనాథం బాబు గ్రామ ఉపసర్పంచ్ గాజుల జై గోపాల్, వైసీపీ

టిడిపి నాయకుల అరెస్ట్

ప్రజాశక్తి-కోడూరు

చల్లపల్లి దళిత మహిళా సర్పంచ్‌పై అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు మాట్లాడిన తీరుకు నిరసనగా అవనిగడ్డలో సోమవారం ఎమ్మెల్యే కార్యాలయం ముట్టడి కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ పిలుపునివ్వడంతో కోడూరు పోలీసులు కోడూరు మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులను హౌస్ అరెస్ట్ చేశారు. కోడూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు బండే శ్రీనివాసరావు, అవనిగడ్డ నియోజకవర్గం లోని వివిధ మండలాల నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులను అరెస్టు చేసి ప్రత్యేక వాహనాల ద్వారా కోడూరు పోలీస్ స్టేషన్ కు తరలించారు.

ఎంఎల్ఎ ఇంటి ముట్టడి భగ్నం

ప్రజాశక్తి-అవనిగడ్డ : చల్లపల్లి సర్పంచ్ పైడి పాముల కష్ణకుమారిని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అగౌరవంగా మాట్లాడారని ఆరోపిస్తూ సర్పంచికి క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో ఎమ్మెల్యే ఇంటిని ముట్టడిస్తామంటూ టిడిపి నాయకులు పిలుపునిచ్చారు. దీనితో పోలీసులు అప్రమత్తమై అవనిగడ్డ డి.ఎస్.పి మహబూబ్ బాషా ఆధ్వర్యంలో అవనిగడ్డ, చల్లపల్లి సిఐలతో పాటు ఎస్ఐలు పర్యవేక్షణలో అవనిగడ్డకు వచ్చే అన్ని రూట్లలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. నియోజకవర్గం నుండి అవనిగడ్డ కు వచ్చే అన్ని ప్రైవేటు వాహనాలు ఆర్టీసీ బస్సులు కూడా వదలకుండా తనిఖీలు చేపట్టారు. అదేవిధంగా ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు ఇంటికి వెళ్లే అన్ని దారుల్లో పోలీస్ పీ కేట్ ఏర్పాటు చేశారు. అయితే ముట్టడికి ఆదివారం పిలుపునివ్వడంతో ఆదివారం రాత్రి టిడిపికి చెందిన ముఖ్య నాయకులు యాసం చిట్టిబాబు, కొల్లూరి వెంకటేశ్వరరావు, బండే రాఘవ, మాజీ ఎంపీపీ నాగ వెంకట కనకదుర్గ, కర్ణ సుధాకర్, అడపా శ్రీనివాసరావులను పోలీసులు వారిని ఇళ్ళలోనే నిర్బంధించారు కాగా ముట్టడికి బయలుదేరిన మాజీ ఎంపీపీ పార్టీ సీనియర్ నాయకురాలు కనకదుర్గ విశ్వనాథపల్లిపాపలను అదుపులోకి తీసుకొని పోలీసు స్టేషన్‌కు తరలించారు. అదేవిధంగా మాజీ జెడ్పిటిసి టిడిపి నాయకులు కొల్లూరి వెంకటేశ్వరరావు తో పాటు పలువురు నాయకులను అదుపులోకి తీసుకొని కోడూరు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఎక్కడ టిడిపి శ్రేణులు రోడ్డుమీదికి రాకుండా అడ్డుకొని ఎమ్మెల్యే ఇంటి ముట్టడి కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో పోలీసులు భగ్నం చేశారు.

కొండాలమ్మ దేవస్థానం హుండీల లెక్కిపు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన వేమవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో కానుకల హుండీలను సోమవారం లెక్కించినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కానూరి సురేష్ బాబు తెలిపారు. కష్ణాజిల్లా దేవదాయ ధర్మదాయ శాఖ అధికారి డి. సాయిబాబు, మచిలీపట్నం తనిఖీ అధికారి శ్రీనివాసరావు సమక్షంలో 66 రోజులకు గాను హుండీలను తెరిచి లెక్కించగా రూ.24,79,831/- లు ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు, పోలీసు సిబ్బంది, దేవాదాయ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

చందుపై చర్యలు తీసుకోవాలని వినతి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

డిఎస్‌పికి ఫిర్యాదు చేస్తున్న టిడిపి నాయకులు

ఇటీవల తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జాతీయ కార్యదర్శి నారా లోకేష్ పైన అనుచిత వ్యాఖ్యలతో దుర్భాషలాడిన రాప్తాడు నియోజకవర్గం వైసీపీ నాయకుడు తోపదుర్తి చందు పై తక్షణమే చర్యలు తీసుకోవాలని కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పొలిటి బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర జిల్లా ఏఎస్పీకి వినతిపత్రం సోమవారం అందజేశారు. అనంతరం రవీంద్ర మాట్లాడుతూ పోలీసులు బాధితులను నిందితులుగా చేసి చట్టాన్ని అపహాస్యం చేస్తున్నరన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి కొనకళ్ళ బుల్లయ, మాజీ మునిసిపల్ చైర్మన్ మొట్టమర్రి బాబా ప్రసాద్ వీరంకి గురుమూర్తి, లంకె నారాయణ ప్రసాద్ , కుంచె దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలి : ఎంపిపి

ప్రజాశక్తి-పెదపారుపూడి

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేయాలని ఎంపీపీ గోగం సురేష్ అన్నారు. సోమవారం వెలుగు కార్యాలయంలో వివోఏలకు మూడు రోజుల శిక్షణా కార్యక్రమంలో ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాలలో వెలుగు మిత్రులు రాజకీయాలకు అతీతంగా అందరికీ అందుబాటులో ఉంటూ ప్రభుత్వ పథకాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డి పియం డి టి సుందర్రావు, ఏపీఎం వసంతరావు, గోళ్ళ సోమేశ్వరరావు, సీసీలు వివో ఏలు తదితర పాల్గొన్నారు.

చంద్ర పుల్లారెడ్డికి నివాళి

ప్రజాశక్తి-కోడూరు

చండ్ర పుల్లారెడ్డి 38వ వర్ధంతి సందర్భంగా కోడూరులోని మార్క్సిస్టు విజ్ఞాన కేంద్రం వద్ద సభను సోమవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నంబి నర్సయ్య, రాయలసీమ ఉద్యమ నాయకులు కామ్రేడ్ రాజు పాల్గొన్నారు. ఈ సమావేశానికి సభాధ్యక్షులుగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు నడకుదుటి నరసింహారావు వ్యవహరించారు. తొలుత మార్క్సిస్ట్ విజ్ఞానం కేంద్రం వద్ద ఉన్న జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నంబి నరసయ్య మాట్లాడుతూ అవిభక్త కమ్యూనిస్టు పార్టీ నాయకుడిగా తనకు లభించిన శాసన సభ్యత్వ హెూదాను తృణప్రాయంగా భావించి ప్రజా విముక్తి రాజకీయాల కోసం తన 50 యేట గోదావరి లోయ అడవిలోకి అడుగుపెట్టి 16 రాష్ట్రాల్లో విప్లవ పార్టీని నిర్మించిన చంద్ర పుల్లారెడ్డి 1984 నవంబర్ 8న గుండెపోటుతో అశువులు బశారని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు పోలీస్ సంఘం రాష్ట్ర నాయకులు కొండ దుర్గారావు, కృష్ణా జిల్లా కమిటీ అధ్యక్షులు గుంటూరు రాఘవులు , కృష్ణా జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు లంకె సుబ్బారావు, ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు కామ్రేడ్ ఒడుగు నాగరాజు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

జిజిహెచ్‌కు మెడికల్ బోర్డు అప్పగింత

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

ఆసుపత్రి సేవల జిల్లా సమన్వయకర్త ఆధ్వర్యంలో నిర్వహింపబడుతూ వచ్చిన మెడికల్ బోర్డును గవర్నమెంట్ జనరల్ హాస్పటల్ (జీజీహెచ్), మచిలీపట్నంకు అప్పగించినట్లు ఆసుపత్రి సేవల జిల్లా సమన్వయకర్త డా.ఎస్ ఇందిరాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. మచిలీపట్నంలో వైద్య కళాశాల ఏర్పాటుతో మెడికల్ బోర్డు నిర్వహణను జీజీహెచ్ కు అప్పగించినట్లు ఆమె తెలిపారు. రూ 50 వేలు లోపు మెడికల్ రియంబర్స్మెంట్ బిల్లులు స్క్రూటినీ నిమిత్తం సూపరింటెండెంట్, జీజీ హెచ్ మచిలీపట్నంకు సమర్పించాల్సి ఉంటుందన్నారు.

ఆర్‌బికె నిర్మాణానికి విరాళం అందిస్తున్న సుబ్బారావు

ఆర్‌బికె నిర్మాణానికి భూమిపూజ

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలంలోని బూతుమిల్లిపాడు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న వైఎస్సార్ రైతు భరోసా కేంద్రం భవనానికి సోమ వారం యంపీపీ అనగాని రవి భూమిపూజ చేసి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఆర్బీకె నిర్మాణానికి విశ్రాంత విమానాశ్రయ అధికారి ముక్కామల సుబ్బారావు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రూ .3 లక్షలు నగదును అందజేశారు . ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలతో రైతులందరూ సంతోషంగా ఉన్నారని తెలిపారు. ముఖ్యంగా క్షేత్రస్థాయిలో రైతులకు మెరుగైన సేవలందించడంలో ఆర్బీకెలు కీలకపాత్ర వహిస్తు న్నాయని చెప్పారు . ఎంపీడీవో కె .వెంకటేశ్వరరావు , జెడ్పీ కోఆప్షన్ సభ్యులు ఎండీ గౌసాని , మాజీ వైస్ ఎంపీపీలు గొంది పరందామయ్య . సర్పంచ్ పేరం సుబ్బారావు, బుద్దవరం సర్పంచ్ బడుగు బాలమ్మ , అజ్జంపూడి సర్పంచ్ కంచర్ల చిన్నా, ఎంపిటీసీ దొడ్డ స్వర్ణకుమారి, పంచాయతీ కార్యదర్శి ఏ ఎస్ ఆర్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

దాడికి ఖండన

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

క్రైస్తవులపై దాడి చేసి బైబిల్ ను తగులబెట్టడం హేయమైన చర్యగా పలువురు పాస్టర్లు ఆగ్రహం వ్యక్తంచేశారు. సోమవారం స్థానిక మచిలీపట్నం హైని చర్చ్‌లో ఏఐసిసి (ఆలిండియా క్రిస్టియన్ కౌన్సిల్), ఏపిఎస్‌పిఎఫ్ ఆధ్వర్యంలో పాస్టర్ల విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ అనంతపురంలో క్రైస్తవులపై దాడి చేసి, బైబిల్ ను తగలబెట్టడంపై అమానవీయ చర్యగా అభివర్ణించారు. మత స్వాతంత్ర్యం ఉన్న మన దేశంలో హిందూ మత ముసుగులో మత ఛందస్సు వాదులు చేస్తున్న ఈ హేయమైన చర్యలను ఖండిస్తున్నామన్నారు. ఈ చర్యలపై పోలీస్ అధికారులు, రాజకీయ్య నాయకులు స్పందించాలన్నారు. మత విద్వేషాలు రెచ్చగొడుతున్న మత ఉగ్రవాదులపై నిఘా పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు మేకా విజయరాజు, నాగిశెట్టి డేనియల్, అభి,ఆనందరావు, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

అనారోగ్యంతో కటారి మృతి

ప్రజాశక్తి-పెదపారుపూడి



మండల పరిధిలోని వెంట్రుప్రగడకు చెందిన కటారి నాగేశ్వరరావు (84) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. నాగేశ్వరరావు గ్రామ సిపిఎం, ప్రజా నాట్య మండలిలో పని చేశారు. ఆయనకు భార్య, ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. నాగేశ్వ రరావు అంతిమయాత్ర సోమవారం గ్రామంలో నిర్వహించారు. జిల్లా రైతు సంఘం సభ్యుడు మసిముక్కు నాగేశ్వరరావు మాట్లాడుతూ సిపిఎం, ప్రజానాట్యమండలిలో కటారి నాగేశ్వరరావు పాటలు పాడి ఎంతగానో ప్రజల్ని ఆకట్టుకున్నాడని, ఆయన మృతికి తీరని లోటు అన్నారు.

రామ్‌దేవ్ బాబాను అరెస్టు చేయాలి

గవర్నర్‌పేట పిఎస్‌లో మహిళా సంఘాల వినతి

ప్రజాశక్తి-విజయవాడ: 'ఆడవాళ్లు ఎలాంటి దుస్తులు ధరించినా, అసలు దుస్తులు లేకపోయినా అందంగా ఉంటారు' అంటూ సభ్య సమాజం సిగ్గుపడేలా నిస్సిగ్గుగా వ్యాఖ్యలు చేసిన ప్రముఖ యోగా గురువు రామ్‌దేవ్ బాబాపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మహిళా సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం నాడు నగరంలోని గవర్నర్ పేట రక్షక భట నిలయంలో పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెన్మచ్చ దురాభవాని, జాతీయ ప్రజా తంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా కార్యదర్శి కొప్పరపు శ్రీదేవి మాట్లాడుతూ... మహిళల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన యోగా గురువు రామ్‌దేవ్ బాబాపై కేసు నమోదుచేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ స్థలాలు స్వంతం చేసుకుని, పతంజలి యోగ ముసుగులో నకిలీ సరుకుల వ్యాపారాలు చేస్తూ ఆధ్యాత్మిక ప్రవచనాలు చెప్పే రామ్ దేవ్ బాబా అనే సన్యాసి స్త్రీని విలాస వస్తువుగా, అంగాంగ వర్ణనలు చేసే విష సంస్కృతిలో మహిళా లోకాన్ని అవమానించే రీతిలో వ్యాఖ్యలు చేయడం అత్యంత దారుణమన్నారు. ఇటువంటి వ్యాఖ్యలను సుమోటోగా తీసుకుని అతన్ని పోలీసులు అరెస్టు చేసి తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సభ్య సమాజం సిగ్గు పడేలాగా నిస్సిగ్గుగా చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య నాయకులు మాజీ కార్పొరేటర్లు తమ్మిన దుర్గ, కాజా సరోజ, మహిళా సమాఖ్య నాయకులు ఓర్సు భారతి, దుర్గాసి రమణమ్మ, మూలి ఇందిర, భాగ్యలక్ష్మి, గడ్డం ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-వన్‌టౌన్:** ఇటీవల మహిళలపై రామ్‌దేవ్ బాబా చేసిన వ్యాఖ్యలపై ప్రభుత్వాలు స్పందించకపోవటం బాధాకరమని ఐద్వా పశ్చిమ సిటీ అధ్యక్షురాలు కుండనాల శేషమణి తెలిపారు. సోమవారం పశ్చిమ నగర కమిటీ అధ్యక్షురాలు కుండనాల శేషమణి ఆధ్వర్యంలో 50వ డివిజన్ క్వారీ ప్రాంతంలో స్థానిక మహిళలతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్, ఐద్వా నాయకులు గాదె ఆదిలక్ష్మి, ఐద్వా పశ్చిమ నగర కమిటీ సభ్యులు విక్రమ్ లక్ష్మీ, సీనియర్ నాయకురాలు వి.రమణమ్మ, వి.స్వప్న, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

గవర్నరుపేట పిఎస్‌లో వినతిపత్రం ఇస్తున్న నేతలు

50వ డివిజన్‌లో నిరసన

క్రీడాకారులను అభినందిస్తున్న ఎమ్మెల్యే

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-మైలవరం: స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ సోమవారం ప్రారంభించారు. రైతులు దళారులను, మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వమే గిట్టుబాటు ధర కల్పించటానికి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ప్రతి రైతు నుండి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ అప్పిడి సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు

ప్రతిభకు పేదరికం అడ్డుకాదని వసంత కృష్ణప్రసాద్ అన్నారు. మైలవరంలోని లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గత మూడు రోజులుగా జరుగుతున్న కృష్ణా యూనివర్శిటీ కబడ్డీ పోటీలలో విజేతలకు సోమవారం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఇళ్ల రవి, లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల కోఫౌండర్ లకిరెడ్డి జయప్రకాశ్‌రెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

మల్టీ ఎక్స్ఛేంజ్‌తో రూపాయి మారకం

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: మల్టీ ఎక్స్‌చేంజ్ ట్రేడింగ్‌తో కాయిన్ స్విచ్ ప్రోను ప్రారంభించినట్లు కాయిన్ స్విచ్ సంస్థ ప్రతినిధి రాజేష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు ఒకే లాగిన్‌తో మల్టీ ఎక్స్‌చేంజ్ ద్వారా రూపాయిలను మార్చుకునే అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. ఇటీవల కాలంలో మనీ ఎక్స్‌చేంజ్‌కు పెద్ద ఎత్తున ఆసక్తి కనపరుస్తున్నారని దీని కారణంగానే క్రిప్టో సంస్థ కాయిన్ స్విచ్ ద్వారా మనీ మారకం అవకాశాన్ని కల్పిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా వ్యాపారస్తులకు ఉపయోగపడే విధంగా పలు సౌకర్యాలను కల్పిస్తున్నామని ఈ అవకాశాన్ని కాయిన్ స్విచ్ ప్రో కేంద్రాల ద్వారా వినియోగించుకోవచ్చని తెలిపారు.

చెకుముకి పోటీల్లో డిఎస్ఎంసి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-భవానీపురం: విజయవాడ నగర స్థాయిలో జెవివి నగరస్థాయిలో నిర్వహించిన చెకుముకి పరీక్షలో విద్యాధరపురం దళవాయి సుబ్బరామయ్య నగర పాలక సంస్థ (డిఎస్ఎంసి) ఉన్నత పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచారు. విజయం సాధించిన విద్యార్థులు ఎల్.యుగనితేష్, ఎస్.అఖిల్, కె. సుమంత్‌లను సోమవారం పాఠశాలలో జెవివి నగర అధ్యక్ష కార్యదర్శులు వి. శివప్రసాద్, శ్రీనివాస్ ప్రత్యేకంగా అభినందించారు. జన విజ్ఞాన వేదిక తరపున ఈ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు సిహెచ్‌విఎస్‌వి ప్రసాద్ మాట్లాడుతూ సమాజంలో పాతుకు పోయిన మూఢ నమ్మకాలు, దురలవాట్లు వంటి వాటికి వ్యతిరేకంగా చైతన్యం తీసుకు వచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. జన విజ్ఞాన వేదిక పాఠశాల విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు చెకుముకి ప్రతిభా పరీక్షలు నిర్వహించటం అభినందనీయమన్నారు. విజేతలైన విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయిలో కూడా విజయం సాధించాలన్నారు.

గోద్రెజ్ ఆక్వావెట్‌తో సిద్ధార్థ మహిళా కళాశాల ఒప్పందం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: నగరంలోని శ్రీ దుర్గా మల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాల విద్యార్థులకు నైపుణ్యాన్ని అందించే కార్యక్రమంలో భాగంగా గోద్రెజ్ ఆగ్రోవేట్, ఆక్వాసీడ్ సంస్థతో అవగాహనా ఒప్పందం కుదుర్చుకున్నట్లు కళాశాల డైరెక్టర్ డాక్టర్ టి.విజయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఒప్పందం ద్వారా ఆక్వాకల్చర్‌లో నైపుణ్యాన్ని అందించడంతో పాటు ఉపాధి అవకాశాలు కూడా పొందేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. తమ కళాశాల ఉపాధ్యాయులు గోద్రేజ్ అగ్రోవెట్ ఉద్యోగులకు కావాల్సిన ఆక్వాకల్చర్ సర్టిఫికెట్ కోర్సులను అందిస్తున్నామని తెలిపారు. గోద్రెజ్ సంస్థ హెచ్.ఆర్. గిరీష్ మాట్లాడుతూ ఆక్వాకల్చర్‌లో ఎన్నో ఉపాధి అవకాశాలు ఉన్నాయని వాటిని ఆక్వాకల్చర్‌లో ట్రైనింగ్ ఇవ్వడం ద్వారా విద్యార్థులు ఉపాధి అవకాశాలు పొందే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోద్రెజ్ సంస్థ ముఖ్య కార్యనిర్వహణాధికారి గిరీష్‌తో పాటు పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

ఇన్నోవా హైక్రాస్ కారు ఆవిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: టయోటా కిర్లోస్కర్ మోటార్స్ ఆధ్వర్యంలో ఇన్నోవా హైక్రాస్ కారును మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు టయోటా మోటార్స్ వైస్ ఛైర్మన్ విక్రమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇన్నోవా ప్రయాణంలో కొత్త శకానికి నాంది పలికినట్లు తెలిపారు. శక్తివంతమైన హైబ్రిడ్ ఎలక్ట్రిక్ సిస్టమ్‌తో టీఎన్ఎ 2.0 కెపాసిటీతో నాలుగు సిలిండర్ల గాసోలిన్ ఇంజన్, దీని ప్రత్యేకత అన్నారు . ఇది వేగవంతమైన యాక్సిలరేషన్, సెగ్మెంట్ ఫ్యూయల్ ఎకానమీలో అత్యుత్తమంగా ఉంటుందని తెలిపారు. కుటుంబ అవసరాల కోసం డిజైన్ చేసిన ఫీచర్‌లోడ్ చేసిన కొత్త ఇన్నోవా హైక్రాస్ గ్లామర్, దృఢత్వం, సౌకర్యం, భద్రత అధునాతన సాకేంతిక పరిజ్ఞానాన్ని కలిగిఉంటుందని తెలిపారు. రానున్న కాలంలో వినియోగదారుల కోరిక మేరకు మరిన్ని కొత్త వాహనాలను అందించనున్నట్లు పేర్కొన్నారు.

ఒకటి నుండి జిల్లాస్థాయి క్రీడా పోటీలు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో డిసెంబరు 1 నుండి 3వ తేదీ వరకు జగనన్న క్రీడా సంబరాలలో భాగంగా జిల్లా స్థాయి క్రీడా పోటీలను నగరంలోని ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఓ.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. పోటీలు కబడ్డీ, వాలీబాల్ పోటీలు నగరంలోని ఐజిఎంసి స్టేడియంలోనూ, క్రికెట్‌పోటీలు సింగనగర్‌లోని మాకినేని బసవ పున్నయ్య స్టేడిఆయం నందు జరుగుతాయని తెలిపారు. క్రీడా పోటీలకు సంబంధించిన వివరాలు 9491 505 122 ద్వారా తెలుసుకోవచ్చన్నారు.

కల్వర్టుకు మరమ్మతులు

ప్రజాశక్తి-వన్‌టౌన్: పశ్చిమ నియోజకవర్గంలోని 50వ డివిజన్ రాఘవరెడ్డి రోడ్డు ఐస్ కంపెనీ వద్ద పాడైన కల్వర్టు రిపేర్ పనులు కార్పొరేటర్ బోయి సత్యబాబు సోమవారం కార్పొరేషన్ సిబ్బందితో పనులు చేయించారు. డివిజన్లో పాడైన కల్వర్టులు తొలగించి కొత్త కల్వర్టులు వేయవలసిందిగా మున్సిపల్ కమిషనర్‌కి ప్రజల ఇబ్బందులను తెలియజేయడం జరిగిందని సత్యబాబు తెలిపారు. త్వరలో పనులు చేపడతామని అధికారులు తెలిపారని అన్నారు. కేటీ రోడ్డు నిర్మాణ పనులు వలన ట్రాఫిక్ మళ్లింపు చర్యలతో ఇక్కడ రాకపోకలకు ఈ కల్వర్టు ఇబ్బందికరంగా మారిందని, కావున ప్రజలు ఇబ్బందులను గమనించి త్వరగా పనులు చేపట్టాలని కోరారు.

స్థానికులకే ఎంఎల్ఎ టికెటివ్వాలి : జ్యేష్ట

ప్రజాశక్తి-జి.కొండూరు: 2024లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో మైలవరం నియోజకవర్గంనకు సంబంధించి స్థానికులకే ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని అన్ని రాజకీయ పార్టీలకు మాజీ ఎమ్మెల్యే జ్యేష్ఠ రమేష్‌బాబు విజ్ఞప్తి చేశారు. సోమవారం మైలవరంలోని ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మైలవరం నియోజకవర్గాన్ని కాపాడుకోవాలని, స్థానికేతరులను సాగనంపాలని అన్నారు. స్థానికేతరులను గెలిపిస్తే నియోజకవర్గం అభివృద్ధి గురించి ఏమాత్రం పట్టించుకోవడంలేదన్నారు. ప్రకృతి వనరులను దోచుకునేందుకే మైలవరం వస్తున్నారు తప్ప, అభివృద్ధిపై దృష్టి పెట్టడంలేదన్నారు. త్వరలో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి, ప్రజల్లోకి వెళ్తానన్నారు.

ఉత్సాహంగా కుకరీ పోటీలు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: లబ్బీపేటలోని శ్రీ దుర్గా మల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాలలో సోమవారం కళాశాల కాన్ఫరెన్స్‌హాల్‌లో కుకరీ పోటీలు కళాశాల విద్యార్థులకు నిర్వహించారు. ఈపోటీలలో కార్బొహైడ్రేట్స్ ప్రాముఖ్యతను తెలియచేయడంతో పాటు గోధుమ పిండిని ఉపయోగించి వివిధ రకాలైన వంటకాలను ఏవిధంగా చేయవచ్చునో విద్యార్థిణులు చక్కగా చేసి ప్రదర్శించారు. కుకరీ పోటీలలో కళాశాలలోని ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం నుండి 127 మంది విద్యార్థినుల పాల్గొని వివిధ రకాలైన వంటకాలను తయారుచేశారు. ఈపోటీలకు న్యాయ నిర్ణేతలుగా కామినేని హాస్పటల్ డైటీషియన్ డాక్టర్ యశశ్వి, సిద్ధార్థ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల నుండి చెఫ్ ప్రవీణ్ కుమార్, ఎపి ప్రొడక్టివిటీ కౌన్సిల్ డైరెక్టర్ కిరణ్‌మయి వ్యవహరించారు. విద్యార్థులు తయారుచేసిన వివిధ వంటకాలను రుచిచూపి 11 మందిని విజేతలుగా ఎంపికచేశారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులను అందచేశారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.కల్పన, డైరెక్టర్ డాక్టర్ టి.విజయలక్ష్మి, కళాశాల ఫుడ్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ కె.ఎన్ వరలక్ష్మి పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.